Regd. No. H. 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయాపైసలు

200738

ఆంధ్రజనత

సంపాదకుడు: కె.యన్. సుబ్రహ్మణ్యం

ఆంధ్ర జనత
చందా వివరాలు
సంవత్సరానికి రు. 27-00
ఆరు నెలలకు రు. 14-00
మూడు నెలలకు రు. 7-00
మేనేజరు,
ఆంధ్రజనత

మీరు చేయించిన వైద్యము కారణ ఉత్తరు సిద్ధౌషధ చికిత్సచే
హము,దమ్ము,దగ్గు, కడుపు నొప్పులకు ఆస్పత్రి
పాత ఉబ్బసము, దగ్గు దడ, కడుపులో పుండ్లతోటి నొప్పుల పరిణామ శూల, 4 వారములకే; మధుమేహ, అతిమూత్ర తీర్ణ సుధ మేహవ్యాధుల, వాటి స్వాధిధముల, అతి సుఖపుగ, తప్పక నయి మొనర్చబడును. డా॥ పి. కిమార వును సంప్రదించండి. ప్రతి నెల 1 నుండి 14 వరకు నెం. 4 కోఠీ హార్మోనీ వెనుక — కోఠి, హైదరాబాద్
15 నుండి 30 తేదీ వరకు బ్రాంచ్: ఉడిపి శ్రీ కృష్ణభవన్, స్టేషన్ రోడ్డు, గుంటూరు
[Khan & Sons]

సంపుటి 5 హైదరాబాద్, శనివారం, 11-7-1959 సంచిక 18

కేరళలో కేంద్రం జోక్యం కల్పించుకొనటం అత్యావసరం

రాష్ట్రపతికి కె. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ శంకర్ అభ్యర్థన: మెమొరాండం సమర్పణ

'ఆంధ్రప్రభ' మేనేజర్లపై కోర్టుధిక్కారనేరం ఆరోపణ

హైదరాబాద్, జూలై 10

విజయవాడలోని "ఆంధ్రప్రభ" కార్యాలయంలో ముద్రణాయంత్రాలనుస్థాపించకూడదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జారీచేసిన శాశ్వతాజ్ఞల నేపథ్యంలో ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. వి. స్వామి, మేనేజర్ శ్రీ కె. సుబ్బయ్యపై కోర్టు ధిక్కార నేరం క్రింద కేసు పెట్టడానికి విజయవాడ మునిసిపాలిటీ కౌన్సిలర్ శ్రీ ఎస్. అప్పారావు పెట్టుకొన్న దరఖాస్తుపై హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ పి. జె. రెడ్డితో కూడుకొన్న డివిజన్ బెంచి నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

విజయవాడ గాంధీనగర్‌లోని జార్జి టర్నర్ బిల్డింగ్‌లో 1495 హార్స్ పవర్ ఎలెక్ట్రిక్ మోటారు, తదితర యంత్రాలు సామగ్రి స్థాపించబడినదా, ఎప్పుడు స్థాపించబడింది అనే విషయాలపై రెండు వారాలలోగా నివేదిక సమర్పించాలని ఫ్యాక్టరీలిన్‌స్పెక్టరును కోర్టు ఆదేశించింది.

ఎస్. వి. స్వామి, కె. సుబ్బయ్యలకు వారిపై కోర్టు ధిక్కార నేరం క్రింద కేసు పెడుతున్నట్లుతెలియజేస్తూ రెండు వారాలలోగా సమాధాన మిచ్చునట్టి నోటీసులు జారీ చేయాలని కూడా న్యాయమూర్తులు ఆదేశించారు.

ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు శ్రీ భగవాన్‌దాస్ గోయెంకా, డైరెక్టర్ శ్రీ ఆర్. ఎస్. ఝూరీవేలకు వ్యతిరేకంగా పెట్టుకొన్న దరఖాస్తు తోసివేయబడింది.

తమ ఉత్తర్వులో న్యాయమూర్తులు ప్రస్తుత దరఖాస్తుకు, ఆంధ్రప్రభ ప్రచురణకు సంబంధం లేదని దీనివల్ల పత్రికా ప్రచురణను అవరోధనని అన్నారు.

చేనేత బట్టల నిల్వ పెరిగిపోతున్న వైనం

ప్రభుత్వం తోడ్పడాలని సహకార సంఘాల విజ్ఞప్తి

విజయవాడ, జూలై 10

ఆంధ్ర చేనేత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. రామరాజు, కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య(ఎమ్ ఎల్ ఎ) విజయవాడ ఆంధ్ర చేనేత సహకార సంఘాల అధ్యక్షుడు శ్రీ వీరభద్రరావు, మాజీ అధ్యక్షుడు శ్రీ డి. రమాకాంత రావు (ఎమ్. ఎల్. సి) గారలు ఒక సంయుక్త ప్రకటనలో చేనేత పనివారల ప్రస్తుత పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నదని తెలియజేశారు.

మిల్లు బట్టల అధికోత్పత్తి, మిల్లు బట్టలపైన ఎగుమతి తిరుమతి పన్ను తగ్గించడం మొదలయిన అనేక కారణాలవల్ల చేనేత బట్టల అమ్మకాలు తగ్గి సహకార సంఘాలదగ్గర, పనివారి దగ్గర చాలా బట్టలు నిల్వ ఉండిపోయినవి కనుక వాటిని వెంటనే ఖరీదు చేసే ఏర్పాటులు చేసి ప్రభుత్వం చేనేత పనివారికి సహాయం చెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు.

పన్నులను ఇవ్వడం ద్వారా ప్రభుత్వం చేనేత పరిశ్రమ సమస్యలను పరిష్కరించలేదని కూడా వారుఅన్నారు. మిల్లు ధరలకే చేనేత పనివారికి కూడా నూలు సరఫరా చేయడంద్వారా, అవసరమైతే మిల్లువారు ఖరీదు చేసే నూలు మీద పన్నులు వేయడంద్వారా, చీరల, ధోవతుల ఉత్పత్తిని చేనేత మాగ్గాలకే కేటాయించడంద్వారా ప్రభుత్వం చేనేత పరిశ్రమ సమస్యలను పరిష్కరించగలదని వారు తమ ప్రకటనలో స్పష్టం చేశారు.

ఎమ్. ఇడి. ఉపాధ్యాయులకు ఎడ్వాన్సుగా మూడు ఇంక్రిమెంట్లు

రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వు

హైదరాబాద్, జూలై 10

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఎమ్ ఇడి ఉపాధ్యాయులకు వారి ప్రస్తుత జీతంపై మూడు సాలు సరి ఇంక్రిమెంట్లు ఇవ్వాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశించినది.

ముంచి నవర్థులైన ఉపాధ్యాయులను ఆకర్షించటానికి వీలుగా ఎమ్.ఇడి ఉపాధ్యాయులకు వారి ప్రస్తుత జీతాలపై ముందు ఎడ్వాన్సుగా సంవత్సరానికి రెండు, రేక మూడు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని విద్యాశాఖ డైరెక్టర్ నిఫార్సు చేసినట్టు విద్యాశాఖ కార్యదర్శి ఈ సందర్భంగా జారీచేసిన ఆర్డర్‌లో పేర్కొనబడినది. దీన్ని పురస్కరించుకొని కొత్తగా ఉద్యోగాలలో చేరే ఎమ్. ఇడి ఉపాధ్యాయులు ప్రారంభ జీతం నెలకు 110 రూపాయల వరకు ఇస్తారు. ముందునుంచే ఉద్యోగాలలో పనిచేస్తున్న ఎమ్. ఇడి. ఉపాధ్యాయులకు వారివారి స్కేళ్ళలో ఎడ్వాన్సుగా మూడు ఇంక్రిమెంట్లు ఇస్తారు.

ప్రభుత్వం చేసిన ఈ సహాయానికి ఎమ్.ఇడి. ఉపాధ్యాయుల కన్వెన్షన్ నిర్వాహకుడు శ్రీ పి. వి రామకృష్ణ రావుగారు హర్షం వెల్లడించి వి ఇడి ట్రైనింగ్ కళాశాలల్లోను, సరిపెట్టి తదితర ఉన్నత స్థాయి ట్రైనింగ్ పథకాలను నిర్వహించటంలోను ఎమ్. ఇడి. ఉపాధ్యాయుల సేవ్వీసును వినియోగించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన అభ్యర్థించారు.

అరబ్ రిపబ్లిక్‌లో ఎన్నికలు

డెమాస్కస్, జూలై 9

ఐక్య అరబ్ రిపబ్లిక్ మొదటి పార్లమెంటుకు నిన్న దేశ వ్యాప్తంగా జరిగిన ఎన్నికల ఫలితాలు నేడు ప్రకటించబడ్డాయి.

నేషనల్ యూనియన్ స్థానిక సంఘాలకు జరిగిన ఎన్నికల ఫలితాలను దక్షిణ సిరియాలో, సువీడా జిల్లా గవర్నర్ ప్రకటించారు ఎన్నికలలో ఒకే రాజకీయ పక్షం పోటీ చేసినది అరబ్ జాతీయతను పెంపొందించటం, వ్యక్తిస్వామ్య సోషలిస్టు సహకార సంఘ స్థాపన పార్టీ అభ్యర్థులు లోగడ ప్రకటించబడినవి, ఎన్నికలలో ఒకే పార్టీ పోటీ చేసినప్పటికీ ఆశించినంతగా ప్రజలు మక్కువ చూపలేదు ఓటర్లలో పాల్గొన్నారని అధికారులు ప్రకటించారు. వివిధ కేటాగిరీలలో మొత్తం ఓటర్లలో నూటికి 55 నుంచి 95 మంది వరకు ఓట్లు వేసారు

ఎన్నికల ఫలితాలన్నీ రేపు ప్రకటించబడతాయి. ఎన్నికలలో విజయం పొందిన 89 మంది అభ్యర్థులు కలసి రాష్ట్ర మండలిని ఎన్నుకొంటారు. తర్వాత జనరల్ కాన్సిలర్ అభ్యర్థుల ఎన్నిక జరుగుతుంది. ఎన్నికలలో ఎక్కడా కమ్యూనిస్టులు పోటీ చేసినట్టు వార్తలు రాలేదు.

శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం

హైదరాబాద్, జూలై 10

కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నగరంలో మూడురోజులు గడపటానికిగాను రేపుఇక్కడికి వస్తున్నారు.

సౌరాష్ట్ర వరదలలో నలుగురి మరణం

రాజ్‌కోట్, జూలై 10

సౌరాష్ట్రలో వరదల కారణంగా గత వారంలో నలుగురు మరణించారని ఇక్కడకు వచ్చిన వార్తలు తెలియజేస్తున్నవి.

సింగ్‌వాడి నదీ ప్రవాహంలో పడి ఒకడు మరణించాడు, మిగతావారు దుంగ్‌మార్ కోస్తా ప్రాంతంలో మరణించారు. వరదలతో ప్రవహిస్తున్న ఒకనదిని దాటడానికి ప్రయత్నించుచున్న సమయంలో ఒక రైతు తన ఎద్దును, ముగ్గురు పిల్లలను కోల్పోయాడుట.

వరదల కారణంగా కచ్ జిల్లాలోని కాండ్‌లా, దీశామధ్య రైలుప్రయాణాలు జూలై నెలనుంచి పూర్తిగా నిలిచిపోయినవనికూడా తెలుస్తున్నది.

కావేరీ నదిలో నీటిమట్టం శీఘ్రగతిని పెరుగుతున్న వైనం

తిరుచ్చి, జూలై 10

కావేరీనదిలో నీటిమట్టం శీఘ్రగతిని పెరుగుతున్నందున నదీ తీరస్థ గ్రామాల ప్రజలందరికీ జాగ్రతగా ఉండాలని హెచ్చరికలు చేయబడినవి.

నదిఒడ్డున పల్లపు ప్రాంతంలో ఉన్న చింతామణిన్ గ్రామములను ఇళ్ళు ఖాళీ చేసి, సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిపోవాలని కోరటం జరిగినది. అధికారులుతగు చర్యలు గైకొంటున్నారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన కేంద్ర పరిశ్రమల సలహా సంఘంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రసంగిస్తున్న దృశ్యం

కేంద్ర వేతనాల సంఘం నివేదిక

వచ్చేనెల ప్రభుత్వానికి సమర్పణ

న్యూఢిల్లీ, జూలై 10

కేంద్ర వేతనాల కమిషన్ నివేదిక వచ్చే ఆగస్టునెలలో సమర్పించబడుతుంది.

కమిషన్ నేడొక అధికార ప్రకటనలో ఈవిషయాన్ని వెల్లడించినది. నివేదిక ఎప్పుడు సమర్పించగల దీతెలియజేయవలసిందిగా కేంద్రప్రభుత్వోద్యోగ సంఘాలనుంచి లేఖలు వస్తున్నాయని కమిషన్ కార్యక్రమం పూర్తయిందనీ, సాధ్యమైనంత త్వరలో నివేదిక పూర్తిచేసి వచ్చే ఆగస్టు నెలలో ప్రభుత్వానికి సమర్పించటానికి కృషి జరుగుతున్నదనీ ప్రకటనలో పేర్కొనబడినది.

హైదరాబాద్, జూలై 10

సిద్దబూరు గ్రామంలో సహకార వ్యవసాయ సంఘం స్థాపించాలనే ప్రతిపాదనను విశాఖపట్టణం జిల్లా అభివృద్ధి సంఘంకు చెందిన రెండవ బ్లాక్ సమర్థించినది.

చైనా విషయంలో నిత్యం అప్రమత్తత

అమెరికా విధానం వివరణ

వాషింగ్‌టన్, జూలై 9

చైనా విషయంలో అమెరికా ఇంకా ఇప్పటికీ అప్రమత్తతతో వ్యవహరించాలని అమెరికా విదేశాంగ మంత్రి నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

విదేశ సైనిక సహాయానికి సంబంధించిన వ్యయాన్ని సెనేట్ నిన్నటి దినం కొంత తగ్గించటం దూరప్రాచ్య పరిస్థితి విషయంలో చాలా ఆందోళనకుకారణంగా ఉంటుని ఆయన అన్నారు.

తైవాన్, క్విమోయ్ సమస్యలపై సోవియట్ ప్రధాని కృశ్చేవ్ చేసిన ప్రకటనలను గూర్చి ప్రస్తావించి ఆ ప్రగల్భాల్లో నిజం ఎంతవరకుందో "నేను" అంచనా వేసే స్థితిలో లేనని శ్రీ హెగర్టీ అన్నారు. ఇటీవల అవెరిల్ హారిమన్‌తో జరిపిన సంభాషణల్లో కృశ్చేవ్ పసిఫిక్ తీరంలోని అమెరికా 7వ యుద్ధనౌకా దళాన్నంతటినీ నాశనం చేసి పార్మోజాను దెబ్బకొట్టగల ఆయుధాలు చైనా వద్ద ఉన్నాయన్నట్టు వార్తలు వచ్చాయి.

నిజానికి అటువంటి ప్రశ్నే లేదు. గాని ఫార్మోజా దీవులపై అప్పుడప్పుడు ఇంకా దాడులు జరుగుతూనే ఉన్నాయి కనుకతిరిగిక్కల్లోలం బట్టలయేవన కాలాలు ఎప్పటికీ ఉండవే ఉన్నాయని శ్రీ హెగర్టీ అన్నారు. కాబట్టి చైనా విషయంలో నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

పైగా కమ్యూనిస్టు చైనా పరిసరాల్లో ఉన్న దేశాలకు సైనిక సహాయాన్ని సెనేట్ తగ్గించటం అన్నిటికంటె ఆందోళనకరమైన విషయం అని శ్రీ హెగర్టీ అన్నారు.

బెర్లిన్ సమస్య

బెర్లిన్ సమస్యపై శ్రీ హెగర్టీ ఈ దిగువ అభిప్రాయాలు వెల్లడించారు: "జెనీవా సంభాషణల ద్వారా బెర్లిన్ సమస్యకు ఒక పరిష్కారాన్ని సాధించాలనే సోవియట్ యూనియన్ ప్రయత్నిస్తున్నట్టుగానిస్తున్నానని" ఆయనఅన్నారు. అయితే ఒకఒప్పందం కుదిరేదీ లేదీ పక్షంగా చెప్పజాలనని ఆయన అన్నారు.

జెనీవా సమావేశం తిరిగి జూలై 13 నుంచి ప్రారంభమౌతున్నది. శ్రీ హెగర్టీ రేపు అక్కడికి బైల్దేరి వెడుతున్నారు.

మధ్యప్రాచ్య విషయాన్ని గూర్చి

విదేశ రాయబారులతో శ్రీజయప్రకాశ్ చర్చలు

న్యూఢిల్లీ, జూలై 10

టిబెట్ సమస్యపై ఆసియాఫ్రికా దేశాల రాయబారులతో సంప్రదింపులు జరపటానికి నిన్నరాత్రి ఇక్కడికి వచ్చిన శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇండోనేషియా, ఇథియోపియా, బర్మా, సూడాన్, థాయిలాండ్ దేశాల ప్రతినిధులను కలిశారు.

రేపు ఆయన విమానంలో పాట్నా వెళ్ళుతున్నారు.

ఇండియాకు భారోదకం సరఫరా

అమెరికన్ అణుశక్తి కమిషన్‌తో ఒడంబడిక

న్యూఢిల్లీ, జూలై 10

అణుశక్తి పరిశోధనా కార్యక్రమంలో ఉపయోగించుకోటానికిగాను ఇండియాకు 15టన్నుల భారోదకం కొనుక్కుటానికి అమెరికన్ అణుశక్తి కమిషన్, ఇండియా ప్రభుత్వం, అమెరికన్ ప్రభుత్వం ఈ రోజున ఒక ఒడంబడికపై సంతకాలు చేశాయి.

ఇలాటి ఒడంబడిక కుదరటం ఇదే ప్రప్రథమం. అణుశక్తి శాంతి కార్యక్రమ ప్రయోజనాలపై పరిశోధనలు జరపటానికిగాను ట్రాంబేలోని అణురియాక్టర్‌లోఉపయోగించే నిమిత్తం అమెరికా ఈ భారోదకాన్ని సరఫరా చేసుతుంది

ఒక విదేశ ప్రభుత్వానికి అమెరికన్ అణుశక్తి కమిషన్ ఇలా భారోదకాన్ని సరఫరా చేయటం ఇదే ప్రథమమని యు. ఎస్. ఐ. ఎస్. నేడు చేసిన ఒక ప్రకటనలోతెలుస్తున్నది. 1958 ఆగస్టు 16వ తేదినాడు కమిషన్ శాంతికాల ప్రయోజనాల నిమిత్తం విదేశాలకు భారోదకాన్ని అమ్మటానికి, లేదా కొనుక్కుఇవ్వటానికి నిర్ణయించినటు ప్రకటించినది. ఇంతకుముందు కమిషన్ భారోదకాన్ని అమ్మినదే గాని కొనుక్కు ఇవ్వలేదు.

న్యూఢిల్లీ, జూలై 10

1958 సంవత్సరంలో భారతదేశం 2,528 టన్నుల పళ్ళు, కూరగాయలువిదేశాలకు ఎగుమతి చేసినది.

విలేఖరులతో సంబూద్రిపాద్ గోష్ఠి

న్యూఢిల్లీ, జూలై 10

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ ఈరోజున రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌తో గంటసేపు సంభాషణలు జరిపారు.

రాష్ట్రపతిని కలవటానికిముందు శ్రీ నంబూద్రిపాద్ దేశవ్యవహారాలమంత్రి శ్రీ పండిత పంత్‌ను, రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్‌ను, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్‌ని, వాణిజ్యమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని, ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంను విడివిడిగా కలిసి సంభాషణలు జరిపారు.

పండిత్ పంత్, హఫీజ్‌మహమ్మద్ ఇబ్రహీం కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సభ్యులు.

రాష్ట్రపతితో చర్చలు జరిపి వచ్చిన తర్వాత విలేఖరులు నంబూద్రిపాద్ వద్దకు వెళ్ళగా ఈరోజు వేళాన్ని గురించి మాటమీ చెప్పవలసుకోలేదని ఆయన అన్నారు.

ఒక విలేఖరి నేడు పరిస్థితి ఎలాగుందని ప్రశ్నించాడు

శ్రీ నంబూద్రిపాద్: నిన్న బాగానే ఉంది. ఈరోజు చాలా బాగా ఉంది

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కేరళ మంత్రి వర్గానికి వ్యతిరేకంగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ నేడు రాష్ట్రపతికి సమర్పించిన మెమొరాండం నకలు తమకు అందజేయబడలేదని ఆయన అన్నారు.

"కేరళలో కేంద్రం జోక్యం చేసుకోవలసిన అవసరముందని రాష్ట్రపతి అనుకొనేటట్టు చేయగలిగామని భావిస్తున్నట్టు" ఇంతకు ముందు ఈ రోజున శ్రీ శంకర్ చేసిన ప్రకటనను శ్రీ నంబూద్రిపాద్ దృష్టికి తేగా "శంకర్ వలె రాష్ట్రపతిని ఈ వివాదంలో దింపటం నాకు ఇష్టం లేద"ని ఆయన అన్నారు అలా చేయటం భావ్యమే కాదని ఆయన అన్నారు.

మంత్రివర్గం రాజీనామా సమస్యపై కేరళ మంత్రుల మధ్య అభిప్రాయభేదాలున్నాయన్న మాట నిజమేనా అని ఒక విలేఖరి ప్రశ్నించాడు.

శ్రీ నంబూద్రిపాద్: ఆ మాటలు కేరళ నుంచి ఢిల్లీ చేరటానికి రెండు నెలలు పట్టినట్టు తోస్తుంది. [నవ్వులు] ఇప్పుడు వారు [కేరళ పత్రికల వారు] కూడా ఆ మాటలు పుట్టించారు.

మంత్రివర్గం రాజీనామా ఇవ్వటం, తిరిగి ఎన్నికలు జరపటం అనే ప్రశ్న లేదని ఆయన అన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పరిస్థితి చెడకుండా చూడటానికి రేపు ఉదయం తాము సమావేశమవుతామని, కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ కలిసే విషయం చెప్పజాలమని ఆయన అన్నారు. "ఆమె అక్కడ ఉంటుందనే అనుకుంటున్నాను. అది చెప్పలేను" అన్నారు.

న్యాయాధ్యక్షపత్తి

న్యూయార్క్, జూలై 10	
ప్రారంభ ధర	32.28
ముగింపు ధర	32.15

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయటం అక్రమమని నంబూద్రిపాద్ వాదన

న్యూఢిల్లీ, జూలై 10

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈరోజున కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్‌కు, ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్ ఎస్. నంబూద్రిపాద్‌కు విడివిడిగా ఇంటర్వ్యూలు ఇవ్వటంద్వారా కేరళసమస్యలో ఉభయపక్షాల వైఖరిని అవగాహన చేసుకొన్నారు.

శ్రీ శంకర్, కె. పి. సి సి ప్రధాన కార్యదర్శి డాక్టర్ హెన్రీ ఆస్టిన్‌తో పాటు ఈరోజుఉదయం రాష్ట్రపతిని కలిసి కేరళప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ మెమొరాండంను సమర్పించారు ఆ మెమొరాండములో వారు కేరళ పరిపాలనా విధానం ఎప్పటికప్పుడు రాజ్యాంగ నిబంధనలను అతిక్రమిస్తున్నదని, పౌరులందరినీ సమానంగా చూడటం లేదని, కమ్యూనిస్టులు, కమ్యూనిస్టేతరుల మధ్య వివక్షణ చూపుతున్నారని ఆరోపించారు. తాము చేసిన ఈ ఆరోపణలన్నీ కలిసి రాష్ట్రంలో కేంద్రం వెంటనే జోక్యం కలుగ జేసుకొన్నా తిరిగి ఎన్నికలు జరపించటానికి అవసరమయిన పరిస్థితులు ఉన్నాయని ఆయన అన్నారు.

కేరళ ముఖ్యమంత్రి ఈ రోజు సాయంకాలం రాష్ట్రపతితో గంటసేపు జరిపిన సంభాషణలలో రాష్ట్రంలో పరిపాలనం సాగుతున్న ఉద్యమాన్ని పురస్కరించుకొని కేంద్రం జోక్యం చేసుకోవటం గాని, తమ మంత్రివర్గం రాజీనామా ఇవ్వటం గాని, తిరిగి ఎన్నికలు జరపించటం కానిఎంతమాత్రం అవసరాదని తీవ్రంగా ప్రతిఘటించినట్టు తెలుస్తున్నది.

శ్రీ నంబూద్రిపాద్ ఈరోజున పండిత్ పంత్, మొరార్జీ దేశాయ్, లాల్ బహదూర్ శాస్త్రి, హఫీజ్‌మహమ్మద్ ఇబ్రహీంలను కూడా కలిశారు. నిన్న ఆయన శ్రీ ఎస్. కె. పాటిల్ శ్రీ ఆశోక్ సేన్‌లను కలిశారు.

వారితో జరిపిన చర్చలలో శ్రీ నంబూద్రిపాద్ రాజ్యాంగం 356వ సూత్రాన్నానుసరించి రాష్ట్రపతి చర్యలు గైకొనేముందు స్వయంగా తనకు తోచిన విధంగా వ్యవహరించాలేకాని కేంద్రప్రభుత్వం సలహా ననుసరించకూడదని వాదించినటు తెలుసున్నది అందులోప్రత్యేకించి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రపతి కేంద్రప్రభుత్వం సలహాననుసరించటానికి ఏమాత్రం వీలు లేదని ఆయన అన్నారు

రాష్ట్రపతి ఉభయ పక్షాల అభిప్రాయాలను శ్రద్ధతో విని, వారి అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియ జేయటానికి, వాటిపై తాము స్వయంగా పరిశీలన జరపటానికి అంగీకరించారని తెలుస్తున్నది.

తర్వాత విలేఖరులతో ముచ్చటిస్తూ నంబూద్రిపాద్ రాష్ట్ర ప్రభుత్వం వైఖరిలో మార్పేమీ లేదన్నారు. అయితే ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తాము ప్రతిపాదించిన పథకాలలో చర్చకు సిద్ధంగా ఉన్నామని, ఆ చర్చలలో వారుకాని, వారిని ఎన్నికల ప్రస్తావన తీసుకొని వస్తే వారిని తాము నివారించజాలమని అన్నారు.

ఈ మాటలను బట్టి కమ్యూనిస్టు పార్టీ వైఖరిలో మార్పు వచ్చిందా అని పరిశీలకులు అనుమానాన్ని వ్యక్తపరుస్తున్నారు. ప్రధానితో జరిపే చర్చలలో శ్రీ నంబూద్రిపాద్ బహుశా కొన్ని రోజుల తర్వాత తమ ప్రభుత్వం అశమయిషీ ప్రభుత్వంగా ఉంటూ, ఎన్నికలు జరపించే అవకాశాన్ని గురించి చర్చిస్తారా అని వీరు ప్రశ్నిస్తున్నారు, కాని కమ్యూనిస్టు ప్రభుత్వం అధ్వర్యంలో ఎన్నికలు జరిపించటానికి అంగీకరించకపోవటం వల్ల ఈరోజు ఒక స్కూలు వద్ద రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఐదుగురు గాయపడ్డారు.

ఉద్యమ వ్యతిరేక, విమోచన సమరసమితి వాలంటీర్లపై దాడిజరిగిందని చెప్పబడుతున్నది. త్రివేంద్రంజిల్లా బంగారుపురంలో కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ కుంజకృష్ణన్ నాడార్, మరి నల్గురిపై రాళ్ళు రువ్వబడినవి. గంగన్ చెర్రిలో లాఠీ ఛార్జి జరిగిందని అధికారంగా తెలియడింది. అలెప్పీలో కూడా లాఠీ ఛార్జి జరిగిందని విమోచన సమర సమితి వారు చెప్పారు

కార్మిక మంత్రి శ్రీ టి.వి. థామస్, రెవెన్యూ మంత్రి శ్రీ కె. ఆర్. గౌరి ఇంటిపైన ఎవరో సన్న రాత్రి రాళ్ళు విసిరారట. ఈరోజు పికెటింగ్ సందర్భంగా మొత్తం 2500 మంది అరెస్టు చేయబడినారు.

రాష్ట్రపతితో చర్చలపై శంకర్ అభిప్రాయాలు

శ్రీ శంకర్ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌తో గంటసేపు సమావేశమైనారు. ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి డాక్టర్ హెన్రీ ఆస్టిన్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

రాష్ట్రపతితో సమావేశం ముగిసిన వెంటనే శ్రీ శంకర్ విలేఖరులతో మాట్లాడుతూ, రాష్ట్రపతి తమ విజ్ఞాపన అను "సానుభూతితో, ఓపికగా" విన్నారని తెలియ జేశారు.

కేరళలో ఇక ఆలస్యం చేయకుండా వెంటనే కేంద్రం జోక్యం చేసుకోవ

(మిగతా 4 వ పేజీలో)

2500 మంది అరెస్టు

త్రివేంద్రం, జూలై 10

క్విలన్ జిల్లాలోని కొట్టారాల గ్రామంలో ఈరోజు ఒక స్కూలు వద్ద రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఐదుగురు గాయపడ్డారు.

ఉద్యమ వ్యతిరేక, విమోచన సమరసమితి వాలంటీర్లపై దాడిజరిగిందని చెప్పబడుతున్నది. త్రివేంద్రంజిల్లా బంగారుపురంలో కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ కుంజకృష్ణన్ నాడార్, మరి నల్గురిపై రాళ్ళు రువ్వబడినవి. గంగన్ చెర్రిలో లాఠీ ఛార్జి జరిగిందని అధికారంగా తెలియడింది. అలెప్పీలో కూడా లాఠీ ఛార్జి జరిగిందని విమోచన సమర సమితి వారు చెప్పారు

కార్మిక మంత్రి శ్రీ టి.వి. థామస్, రెవెన్యూ మంత్రి శ్రీ కె. ఆర్. గౌరి ఇంటిపైన ఎవరో సన్న రాత్రి రాళ్ళు విసిరారట. ఈరోజు పికెటింగ్ సందర్భంగా మొత్తం 2500 మంది అరెస్టు చేయబడినారు.

వికారినామ సంవత్సరం
శనివారం, 11 1959
ఆషాఢ శుద్ధ పంచమి
పంచమి ఉ. 6-5
షష్ఠి తె. 5-33
పుష్య ఉ. 1-45
వర్జ్యం సా. 5-44 మొ॥ 7-17కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు: 4910

శనివారం, జూలై 11, 1959

పారిశ్రామికాభివృద్ధి -2

దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెయ్యటానికి, పారిశ్రామికోత్పత్తిని పెంచటానికి దోహదం చేసే చర్యలను తీసుకొనటంతో పాటు, వాటికి ప్రస్తుతంగల ప్రతిబంధకాలను తొలగించటంలో అటు ప్రభుత్వం, ఇటు పారిశ్రామికవేత్తలు పరస్పర సహకారంతో కృషి చేయటం ఎంతైనా అవసరం. క్రిందటి సంవత్సరం పారిశ్రామికోత్పత్తి పెరిగినప్పటికీ, అంతకు ముందు సంవత్సరం పెరిగినంతగా పెరగ లేదు. జవుళి పరిశ్రమతో పాటు అనేక పరిశ్రమలలో ఉత్పత్తి పెరుగుదల రేటు పడిపోయింది. ఉత్పత్తి పెరుగుదల రేటు హెచ్చడానికి బదులు ఈ విధంగా పడిపోవటం అన్నది నిజంగా చాలా నిరుత్సాహకరమైన విషయం. దీనికి ప్రభుత్వం ఎంత వంకు బాధ్యత వహించవలసి ఉంటుందో పరిశీలించటం అవసరం. ముడి పదార్థాల దిగుమతి, విదేశ మారకద్రవ్యం ఇత్యాది విషయాలకు సంబంధించి ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల కొన్ని ఇబ్బందులు కలిగిన మాట వాస్తవం. వీటిని వెంటనే తొలగించవలసి ఉన్నది.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, తన ప్రసంగంలో మరికొన్ని ఉత్తమ సూచనలు చేసారు. వీటిలో మొదటిది వికేంద్రీకరణకు సంబంధించినది. పారిశ్రామిక రంగంలో ఈ వికేంద్రీకరణ అన్నది బహుముఖంగా జరగాలని శ్రీశాస్త్రి అన్నారు. నిర్వహణ విషయంలో ఈ సూత్రానికి ఇది వరకే నాంది జరిగింది పరిశ్రమల యాజమాన్యం విషయంలోను, ఇటి భౌగోళిక ఉనికి విషయంలోను కూడా వికేంద్రీకరణను సాధించటానికి కృషి సాగించాలి. పరిశ్రమలన్నీ ఏ కొందరి చేతుల్లోనో ఉండటం లేదా కొన్ని తావుల్లో కేంద్రీకరింపబడి ఉండటం శ్రేయస్కరం కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అట్టి కేంద్రీకరణకు తావుండరాదు. ముఖ్యంగా పారిశ్రామికంగా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించటం అత్యవసరం.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నొక్కిచెప్పిన రెండవ విషయం దేశంలో లఘు పరిశ్రమల అభివృద్ధికి సంబంధించినది నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి వికేంద్రీకరణ సూత్రాన్ని అనుసరించటానికేమి లఘుపరిశ్రమలు ఉత్తమ సాధనా అనటంలో సందేహం లేదు. భారీ పరిశ్రమలు తమకు కావలసిన విడిభాగాల కోసం, అదేతర స్వల్ప అవసరాలను తీర్చుకొనడానికి, లఘు పరిశ్రమలకు ఆర్డర్లు పంపటం సముచితం కాగలదని శ్రీ శాస్త్రి అన్నారు. ఈ సూచనను భారీ పరిశ్రమలు పాటించగలవని ఆశిస్తున్నాం.

పారిశ్రామిక క్షేత్రాల నిర్మాణం

న్యూఢిల్లీ, జూలై 9

వివిధ రాష్ట్రాలలోని పారిశ్రామిక క్షేత్రాలలో గల 25 ఫ్యాక్టరీలలోనూ మొత్తం 8,500 మంది పనిచేస్తున్నారు. పై ఫ్యాక్టరీ లన్నింటిలోనూ కలిపి మూడు కోట్ల ఇరవై అయిదు లక్షల రూపాయల విలువ గల వస్తువులు ఉత్పత్తి నయిఉన్నాయి.

రెండవ పంచవర్ష ప్రణాళికలో పథకాల ప్రకారం దేశమంతటా 97 పారిశ్రామిక క్షేత్రాలు నిర్మించబడవలసి ఉన్నది. ఇందులో 899 ఫ్యాక్టరీ పెడ్లతో 88 పారిశ్రామిక క్షేత్రాల నిర్మాణం పూర్తయినట్టు అధికారికంగా ప్రకటించబడినది. మరి 24 పారిశ్రామిక క్షేత్రాల నిర్మాణం జరుగుతున్నదనీ, మిగతా 31 క్షేత్రాలకు త్వరలో నిర్మాణ కార్యక్రమం ప్రారంభం కాగలదనీ ప్రకటనలో పేర్కొనబడినది.

మొత్తం 97 పారిశ్రామిక క్షేత్రాలలో తొమ్మిది గ్రామీణ ప్రాంతంలో ఉంటాయి. వీటిలో నాలుగు ఇప్పటికే పూర్తయినవి. మిగిలినవి నిర్మాణంలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంత పారిశ్రామిక క్షేత్రాలన్నీ నిర్మించబడిన తర్వాత వాటిల్లో వ్యవసాయ పరిశ్రమలు, ఇతర లఘు పరిశ్రమలు నెలకొల్పే ప్రయత్నాలు జరుగుతాయి.

ఆహార ధాన్యాల ధరలను వెంటనే అరికట్టాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మిల్లర్ల ప్రతినిధి విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 10

"భారతదేశ ధాన్యాగారం మనదే! ఆంధ్రదేశంలో ఎవుడో ఆట్టోబరు, నవంబరు నెలల్లో ఉండదగిన ధరలకన్నాను, ఆహార ధాన్యాల ధరలు నేడు చాలా మించి ఉండటం ఆశ్చర్యకరం. ఆశాజనంగా ఈ ధరలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వెంటనే అరికట్టాలి. అలా జరుగనిచో మధ్య తరగతి ప్రజానీకం జీవితమే దుర్భరమౌతుంది" అని గుంటూరు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులైన శ్రీ కె రోశయ్య నేడు ఒక పత్రికా ప్రకటనలో అన్నారు.

ఆయన ఇంకా ఇలా వివరించారు: "ఒక్క ఆహార ధాన్యాల ధరలే కాకుండా మానవుని నిత్య జీవితావసర వస్తువుల ధరలన్నీ మండిపోతున్నాయి ఈ ధరల పెరుగుదలను అరికట్టవలసిన బాధ్యత తమ ఇరువురిదే! కావట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు మీనమేషాలు లెక్కిస్తూ కూర్చుంటే, రెక్కల కష్టంపై జీవించే ప్రజానీకం గతి ఎవరు చూడాలో అర్థమవటం లేదు. ధరలు పెరిగాయి. దీనికి కారకులు వ్యాపారులు అని మాత్రం ప్రతివారు అనేస్తుంటారు వర్తమానికి ధరలు పెరిగినందున వచ్చే హెచ్చు లాభాలేమిటో ఎవరూ చెప్పరు! పెరుగుదలకు ఎవరు కారకులు అనేది చర్చనీయాంశం కాదు. పెరిగిన ధరలను ఎలా అరికట్టాలా అనేది ప్రభుత్వాలు యోచించాలి. ఏవో కొన్ని పట్టణాల్లో చౌక దుకాణాలు తెరచినంత మాత్రంతో ధరలు తగ్గుతాయనుకోవటం పట్టి భ్రమ.

"రాష్ట్రం వెలుపలకు నిత్యం వందలాది వ్యాగన్లలో ధాన్యం ఎగుమతులు జరుగుచున్నవి. ధాన్య రూపంలోను, పిండి రూపంలోను ఎగుమతులు ఇలా నిరాఘాటంగా సాగిపోతుంటే కొద్ది రోజుల్లోనే ఆంధ్ర దేశం పట్టిపోయే ప్రమాదం లేకపోలేదు. కనుక వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమైక్యకృషినిలపి ధాన్యం ఎగుమతులనైనా నిషేధించి, ధరల నరికట్టుటలో కొంతవరకైనా తోడ్పడ వలసినదిగా ప్రార్థిస్తున్నారు."

వరంగల్ ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు

నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ అభ్యర్థన

హైదరాబాద్, జూలై 9

వరంగల్ ఇంజనీరింగ్ కళాశాలలోని మొత్తం సీట్లలో 50 శాతం (ప్రాంతీయ కమిటీ సిఫార్సు చేసిన ప్రకారం) తెలంగాణా ప్రాంతానికి కేటాయించాలని ఉస్మానియా యూనివర్శిటీ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ప్రభుత్వాన్ని కోరినది.

ఉస్మానియా మెడికల్ కళాశాలలో మూటికి 65 వంతుల సీట్లు తెలంగాణా ప్రాంతానికి కేటాయించి నందుకు యూనియన్ కార్యవర్గంవారు హర్షం వెల్లడించారు.

కేరళ ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంపట్ల కాంగ్రెస్ వైఖరి సమంజసం

శ్రీ సాదిక్ అలీ సమర్థన

న్యూఢిల్లీ, జూలై 9

కేరళలో ప్రస్తుత పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వం గైకొన్న ఏదోఒక చర్య కారణం కాదనీ, గత కొద్ది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన ధోరణి, ప్రభుత్వ ఆంతర్యాల పట్ల ప్రజల అనుమానాలు ఇందుకు కారణమనీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ నేడు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకు పంపిన ఒక సర్క్యులర్‌లో వివరించారు.

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపాదులనిర్వహిస్తున్న ఉద్యమానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీపై చేయబడుతున్న విమర్శలకు సర్క్యులర్‌లో శ్రీ సాదిక్ అలీ తగు విధంగా సమాధాన మిచ్చారు. కేరళలో జరుగుతున్న సంఘటనలను ఆయన వివరించారు.

స్థానికంగా గాని, కేంద్ర స్థాయిలో గాని కాంగ్రెస్ పార్టీపై నిందవేయటం కమ్యూనిస్టుల మంత్రాంగంలో భాగమని శ్రీ సాదిక్ అలీ వివరించారు కేరళ పరిస్థితికి కాంగ్రెస్ ఎంత మాత్రం కారణంకాదు. కమ్యూనిస్టు ప్రభుత్వం అనుసరించిన ధోరణి ఒక్క కాంగ్రెస్ పార్టీకేగాక ప్రజాసోషలిస్ట్ తదితర రాజకీయ పక్షాలలో కూడా ప్రతికూలతనురేకెత్తించినది. అంతేగాక రాజకీయేతర శక్తులలో సైతం అసంతృప్తి ప్రబలినది రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో కాంగ్రెస్ పాల్గొనరాదని కమ్యూనిస్టు ప్రభుత్వం కోరుతున్నదని ఎందుకంటే కాంగ్రెస్ ఉద్యమానికి దూరంగా ఉన్నప్పుడు ఆ ఉద్యమం ఏదో మతశక్తుల సంబంధమైనదనో, వర్గ సంబంధమైనదనో చెప్పి తమకు మంచిదని తోచిన విధంగా దానిని అణచివేయాలని కమ్యూనిస్టులు భావిస్తున్నారు. కేరళ మంత్రివర్గం అనుసరిస్తున్న పక్షపాత విధానాలను వ్యతిరేకించే శాంతియుత ఉద్యమంలో కాంగ్రెస్ పాల్గొనదలిస్తే స్థానిక కాంగ్రెస్ వాదులపై కమ్యూనిస్టులు కేంద్రానికిఫిర్యాదు చేస్తున్నారు. స్థానిక పార్టీ వ్యవహారాలలో జోక్యం చేసుకొమ్మని కేంద్రాన్ని అర్థిస్తారు. కేంద్రం దానిని త్రోసి పుచ్చినట్లయితే కమ్యూనిస్టులు కేంద్రంపై కూడాదుమ్మెత్తిపోసి ఇతరరాష్ట్రాలలో చిక్కులు తెచ్చిపెడతామని బెదిరిస్తారు కేంద్రనాయకత్వం కేరళ మంత్రి వర్గం పట్ల ఉదార భావంతోనే వ్యవహరిస్తున్నది. ఇప్పటికీ కూడా కేంద్రం ఉదారంగానే వ్యవహరిస్తున్నది. కేరళ మంత్రివర్గానికి సహాయపడాలనుకొన్న ప్రధాని నెహ్రూ కూడా రాష్ట్రంలో వ్యాపించిన అనంతరం కొత్త ఎన్నికలు జరగటమే సమస్య పరిష్కారానికి మార్గమన్న అభిప్రాయానికి వచ్చారు సమస్యను ప్రజాస్వామికంగా పరిష్కరించాలంటే ఎన్నికలు జరిపించటమే ఉత్తమ మార్గమని సూచించిన కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు పికెటింగ్‌ను ఆమోదించలేదు కొత్తగా ఎన్నికలు జరపాలనటం వల్ల దేశంలోని ఒకే ఒక కాంగ్రెసేతర ప్రభుత్వంపట్ల కాంగ్రెస్ పార్టీ అసహనం ప్రదర్శిస్తున్నదన్న ఆరోపణను ఆయన ఖండించారు. కేరళలో కనీసం ఒకటి రెండు పత్రికలైనా కమ్యూనిస్టులను సమర్థించి ఉన్నట్లయితే ఈ ఆరోపణ కొంతైనా నిజమనుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. నిజానికి కాంగ్రెస్‌కంటే ఇతర ప్రతిపక్షాలే కమ్యూనిస్టులను మరింత తీవ్రంగా విమర్శిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ మత శక్తులకు అండగా నిలుస్తున్నదన్న ఆరోపణను కూడా ఆయన ఖండించారు బైటకు ఎలా కనిపించినా, నిజానికి, ప్రజల మత విశ్వాసాలన్నీ విస్మరించి తమ అందరికీ వాటిల్లిన ముప్పును ప్రతిఘటించటానికి సమైక్య కృషి చేస్తున్నారని శ్రీ సాదిక్ అలీ వివరించారు.

ఒకే ఒక రాజకీయ లక్ష్యసిద్ధికొరకు హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు సమైక్యంగా పోరాడుతున్నారని ఆయన స్పష్టం చేశారు.

మంత్రుల పర్యటనలు

విద్య, సాంఘిక సంక్షేమం, సమాచారశాఖా మంత్రి శ్రీ ఎస్. బి పట్టాభిరామారావు 14-7-59 తేదీ రాత్రి 9-15 గంటలకు విజ్రగుంటకు బయలు దేరుతారు. కావలి, ఒంగోలు, గిద్దలూరు, ఎమ్మిగనూరు, కర్నూలులలో పర్యటించి జూలై 18 వ తేదీ ఉదయం 4-28 గంటలకు వారు హైదరాబాదు తిరిగి వస్తారు

o o o

హోం శాఖ మంత్రి శ్రీ ఎం. నరసింగరావు 12-7-59 తేదీ ఉదయం 8 గంటలకుమహబూబ్‌నగర్, కొల్లాపూర్, వనపర్తి, నార్కర్‌కర్నూలు, కల్వకుర్తి, తాళ్ళకొండపల్లిలలో పర్యటించటానికి బయలు దేరుతారు. జూలై 15 వ తేదీ సాయంత్రం 5 గంటలకు హైదరాబాదు తిరిగి వస్తారు.

కమ్యూనిస్టుల పరిపాలనలో ప్రజాస్వామ్య దుర్వినియోగం

కేరళలో విచారణ సంఘాన్ని నియమించాలని అశోక్ మెహతా సూచన

లక్నో, జూలై 10

"కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఎంతవరకు దుర్వినియోగించింది" నిర్ధారించటానికి గాను ఇద్దరు, లేక ముగ్గురు సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తులతో భారత ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించాలని ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక్ మెహతా నిన్నటి దినం ఇక్కడ ఒక బహిరంగ సభలో అన్నారు.

కేరళలోజరుగుతున్న ఉద్యమంఅధికారాన్ని చేపట్టటం కోసం జరుగుతున్నదికాదని, చివరకి అది కమ్యూనిస్టువ్యతిరేక కోద్యమం కూడా కాదనీ, కేవలం రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించటం కోసమే ఆ ఉద్యమం లేవనెత్తబడిందనీ శ్రీ మెహతా అన్నారు.

కేరళ పరిస్థితిపై ప్రధాని శ్రీ నెహ్రూకు టెలిగ్రాములు

కరీంనగర్, జూలై 7

కేరళలో కమ్యూనిస్టుల హింసాకాండను అంతమొందించాలనీ, వెంటనే గవర్నర్ పరిపాలనకు చర్యలు తీసుకోవాలనీ కోరుతూ కరీంనగర్ నుంచి శ్రీ బి నరసింహులు, మరి ఆరుగురు కాంగ్రెస్ వాదులు ప్రధాని నెహ్రూకు టెలిగ్రాములు పంపారు.

ట్రంకు పెట్టెలో శవం

బొంబాయి, జూలై 9

ఒక స్త్రీని హత్యచేసి ఆమె శవాన్ని ఈమధ్య ఎవరో ఒక ట్రంకుపెట్టెలో పెట్టి బొంబాయి, పూనా ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్‌లో వదలిపెట్టారు. పెట్టెలో శవం ఉన్న సంగతి ట్రెయిన్ పూనా జేరుకొన్న తర్వాతగాని ఎవరికీ తెలియదు. పెట్టె ఎవరిదో తేలక పోలీసులు దాన్ని తనిఖీ చేయాలని చూడగా లోపల రక్తసిక్తమైన స్థితిలో శవంబైటపడింది. శవం ఎవరిదో తెలియదు. గుర్తుపట్టడానికి ఆనవాళ్ళు ఇచ్చే ఆధారాలు కూడా పెట్టెలో ఏమీ లేవు.

ఈ సంఘటన జరిగి ఇప్పటికి అయిదు రోజులయింది. పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. హత్యా రహస్యం దాదాపు భేదించబడ్డట్టే.

ట్రంకు పెట్టెలో ఉంచబడ్డ స్త్రీశవం ఎవరిదో తెలిసిపోయింది. హంతకుడు కూడా తెలిసిపోయాడు.

బొంబాయి పోలీసులు నేడు ప్రకటించిన వార్తల ప్రకారం హత్య చేయబడ్డ స్త్రీ పేరు భీమాబాయి ఉరఫ్ జానకీబాయి రామ్‌సింధే, వయస్సు 45. బొంబాయి పరిసరాల్లో కుంభకోణాలో ఉంటున్న మహదేవ్ లక్ష్మణ్ పావర్ అనే ఆమె బంధువు ఒకరు శవాన్ని గుర్తించాడు.

తుకారామ్ కాలకృష్ణ అనే ఉద్యోగి ఒకడు భీమాబాయి ఉంటున్న ఇంట్లో ఒక గదిలో అద్దెకు ఉంటున్నాడట. గది విషయమై పేచీ రాగా తుకారామ్ ఆమెను హత్యచేసి ట్రంకుపెట్టెలో పెట్టి జనతా ఎక్స్‌ప్రెస్‌లో పూనా వరకు తీసుకువచ్చి వదిలేశాడని పోలీసులు అన్నారు.

భీమాబాయికిచెందిన కొన్ని నగలను తుకారామ్ అమ్మివేశాడనీ, అవన్నీ దొరికాయని కూడా పోలీసులు అన్నారు.

హత్యచేసినట్టు తుకారామ్ ఒప్పుకొన్నాడట.

విజయవాడ, జూలై 9

విజయవాడ పట్టణ హోమియోపతి వైద్యుల కాన్ఫరెన్సు ఆగస్టు 2 వ తేదీన విజయవాడలో జరుగుతుంది. కేంద్ర ఉప మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తిగారు సభను ప్రారంభిస్తారు.

పన్ను రేట్లు తగ్గింపు

హైదరాబాద్, జూలై 9

1959 హైదరాబాదు సాధారణ అమ్మకం పన్ను చట్టం యొక్క ఏ విభాగం, కొన్ని సరుకులపై నిర్దేశింపబడిన ఒకే దశలో మాత్రమే పన్ను విధించటానికి అధికారం కల్పిస్తుంది. ఇటువంటి సరుకు పై నిర్దేశింపబడినట్టి ఒక్క దశలో తప్ప మిగతా దశలన్నింటిలోను జరుగు జేరు సారాలపై ఈ చట్టం క్రింద పన్నువిధింపుబడినట్లయితే మాత్రమే వర్తింపజేయబడుతుంది నిర్దేశింపబడిన సరుకుల వ్యాపారం చేస్తున్న కొందరు వర్తకులు గడచిన కొన్ని సంవత్సరాల నుంచీ లైసెన్సులు తీసుకోనట్టు ప్రభుత్వ దృష్టికి తేబడింది ఒకవేళ వారు యీ కాలంలో జరిపిన పూర్తి జేరు సారాలకు రూపాయికి 8 న. పై. లచొప్పున గల పూర్తి సాధారణ రేటులో ఇప్పుడు పన్ను చెల్లించవలసివస్తే వారు చాలా ఇబ్బందులకు గురికావల్సివస్తుంది కనుక ఇటువంటి వారు చెల్లించవలసిన పన్ను రేటును వారు ఇబ్బందులకుగురికాకుండా వుండటానికి వారు జరిపిన జేరుసారాలలో 4 శాతంకు ప్రభుత్వం తగ్గించింది.

కరీంనగర్‌లో చేనేత విద్యార్థి వసతి గృహ స్థాపన

కరీంనగర్, జూలై 8

కరీంనగర్‌లో చేనేత విద్యార్థి వసతి గృహం ఒకటి స్థాపించడానికిగాను జూన్ 22 తేదీన ఇక్కడ జరిగిన సమావేశంలో ఈ క్రింది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

శ్రీయుతులు పి శంకరయ్య (అధ్యక్షులు), కోడూరు వెంకటేశం (ఉపాధ్యక్షులు), పల్లెర్ల లక్ష్మీపతి (కోశాధ్యక్షులు), ఎమ్. పెంచయ్య (కార్యదర్శి), జూరు రాజయ్య (సంయుక్త కార్యదర్శి) గారలు ఎన్నికైనారు

పై వసతి గృహాన్ని జిల్లా చేనేత కాంగ్రెసు తరపున నడుపుటకు కూడా ఎక్కువగా తీర్మానించడం జరిగింది.

కాశ్మీర్ వరదలలో 30 మంది మరణం

బాధితులకు సహాయం కోసం బక్షీ అభ్యర్థన

శ్రీనగర్, జూలై 9

కాశ్మీర్ లోయలోను, జమ్మూలోని కొన్ని ప్రాంతాలలోను గత వారం కన్పించిన వరదలలో కనీసం 30 మంది మరణించినట్టు తెలుస్తున్నదని ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నేడు విలేఖరులకు చెప్పారు.

అనధికార వార్తల ప్రకారం చనిపోయినవారి సంఖ్య చాలా అధికంగా ఉన్నది. వీరిలో చాలా మంది ఇళ్లు కూలిన శిథిలాలలో మరణించారు. మంగళవారంనాడు, నిన్న జీలంనదిలో శవాలు కొట్టుకొని పోతుంటే చూచామని కొందరు పి. టి. ఐ. విలేఖరికి చెప్పారు.

వరద బాధితులకు సహాయం చేయాలని శ్రీ బక్షీ కేంద్రాన్ని కోరారు. సహాయ కార్యక్రమాల నిమిత్తం రాష్ట్రానికి 5 కోట్లరూపాయలు అవసరమవుతాయని ఆయన అన్నారు.

శ్రీనగర్‌లో వరద మట్టం నిన్న బాగా తగ్గి పట్టణానికి ప్రమాదం తప్పినదని ఆయన అన్నారు.

ఏ.సి.సి. కార్మిక శిబిరం

హైదరాబాద్, జూలై 9

ఏ సి సి. కార్మిక, సాంఘిక సేవా శిబిరం ఒకటి అనంతపురం జిల్లా అలురు కొనలో 1959 జూలై 20 నుంచి 29 వ తేదీ వరకు నిర్వహింపబడుతుంది. అలురుకొన నుంచి శ్రీ కొనరంగ నాథస్వామి దేవాలయం వరకు మూడు మైళ్ళ పొడుగున ఒక రోడ్డును ఈ శిబిరం వారు నిర్మిస్తారు.

కార్మిక సంఘం నమోదు

హైదరాబాదు, జూలై 9

కాకినాడ సర్వరాయ టెక్స్‌టైల్ ఉద్యోగుల, కార్మికుల సంఘం భారత కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదు చేయబడింది. శ్రీయుతులు ఎ భావనాచారి, ఎ. పుత్రరాజుగారలు యీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరిస్తున్నారు.

టర్కిష్ పత్రికా సంపాదకునికి జైలు శిక్ష

అంకారా, జూలై 8

అధికారుల గౌరవానికి భంగకరమైన ఒక వ్యాసాన్ని ప్రచురించిన నేరానికిగాను ఇక్కడ ఒక ప్రతిపక్ష పత్రిక సంపాదకునికి, మరో రచయితకు 8 నెలల జైలుశిక్ష, లక్ష పౌండ్లను పైగా జరిమానా విధించబడినది.

సోవియట్ దేశంలో సహకార సంఘాలు

కె. ఐ. ఫ్రోలోవ్

సోవియట్ దేశంలో చేతివృత్తుల వారు స్వచ్ఛందంగా కూడి ఉత్పత్తి దారుల సహకార సంఘాలను స్థాపించుకొంటారు. 1918 లో సుమారు నాలుగు మిలియన్ల మంది చేతివృత్తుల వారు ఉండుండే వారు. వారు మొత్తం పారిశ్రామికోత్పత్తిలో మూడవ భాగాన్ని ఉత్పత్తి చేస్తుండేవారు. విప్లవానికి పూర్వం వారిని సమీకరించడానికి జరిగిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.

1921 లో సోవియట్ ప్రభుత్వం చేతివృత్తి వారు సహకార సంఘాలను స్థాపించుకోడానికీ, ఆ సహకార సంఘాలన్నింటిని ఒక సమాఖ్యగా యేర్పరచుకోడానికీ హక్కును కల్పిస్తూ ఒక శాసనాన్ని చేసింది.

మొట్టమొదట్లో మార్కెటింగ్ పరపతి సంఘాలు నెలకొల్పబడ్డాయి. ఉత్పత్తి చేయబడిన వస్తువుల మార్కెటింగుకూ, అప్పులు ఇవ్వడానికీ ఈ సంఘాలు ఉపయోగపడుతుండేవి. కాని చేతివృత్తుల వారు మాత్రం ఇంకా పూర్వం లాగానే విడివిడిగా పనులను చేసుకొంటుండేవారు. మార్కెటింగ్ పరపతి సంఘాలు పెద్దవయి, మూలధనాలు బాగా కూడగా అవి ఆర్టెల్‌లు గామారాయి. ఆర్టెల్ అంటే ఒక విధమైన సహకార సంఘం. దీనిలోని సభ్యులు సమిష్టిగా చేతి పనులను చేసుకొంటూ, సమిష్టిగా వాటిని మార్కెటింగ్ చేసుకొంటారు. అటువంటి సహకార సంఘాలు యంత్రాలను గూడా వినియోగిస్తాయి. అవి సహకార సంఘాలు అస్తిగా ఉంటాయి.

ఇటువంటి సహకార సంఘాలకు ప్రభుత్వం సహాయాన్ని చేస్తుంది. ప్రభుత్వం యొక్క సోషలిస్టు పరిశ్రమలు ఈ సహకార సంఘాలకు యంత్రాలను, ముడి వస్తువులను సరఫరా చేస్తాయి. దీని ఫలితంగా పూర్వం చిన్న స్థాయిలో ఉంటూ వచ్చిన చేతివృత్తుల సంస్థలు యాంత్రిక పనిముట్లతో కూడిన శక్తివంతమైన సంస్థలుగా మారాయి వాటి ఉత్పాదక శక్తి బాగా పెంపొందింది.

చేతివృత్తులకు ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి ప్రభుత్వం ఈ సహకార సంఘాలకు చాలా అనుకూలమైన షరతులతో అప్పులను ఇస్తుంది. ఈ నిధులుగాక, సంఘం ప్రవేశ రుసుము, సభ్యత్వ రుసుము, వాటాలు, లాభాలనుండి సేకరించిన నిధులు కూడా ఉంటాయి జీతాలనివ్వడానికీ, కార్యకర్తలకు శిక్షణ నివ్వడానికీ, పరిశోధనలను జరిపించడానికీ, శాస్త్రీయ జీవన పద్ధతులను బాగు చేయడానికీ ప్రత్యేకమైన నిధులు ఉంటాయి.

సహకార సంఘాల నిర్వాహకులు సభ్యులచేత యెన్నుకొనబడుతారు సర్వ సభ్య సమావేశంలో కార్య నిర్వాహక వర్గం యెన్నుకొనబడుతుంది

సహకార సంఘాల సమాఖ్య కార్యకలాపాలను నడపడానికి ప్రెసీడియన్ రిపబ్లిక్‌లలోనూ రిపబ్లిక్ సహకార సమితి ఒకటి ఉంటుంది. ఈ సమితికి సభ్యులు స్థానిక సంస్థలనుండి యెన్నుకొనబడుతారు ఈ సభ్యులంతా కలసి అధ్యక్షుడిని యెన్నుకొంటారు.

సోవియట్ దేశంలో రెండు రకాల సహకార సంఘాలు - మార్కెటింగ్, పరపతి సంఘాలు, ఆర్టెల్ సహకార సంఘాలు - అమలులో ఉన్నాయని చెప్పాను అందులో ఆర్టెల్ సహకార సంఘాలు కూడా ప్రచారంలో ఉన్నాయి ఎందువల్లనంటే ఇటువంటి సహకార సంఘాలే కొద్దిపాటి పెట్టుబడి వినియోగించుకోడానికీ, యంత్రాలను ఉపయోగించుకోడానికీ అనుకూలంగా ఉంటాయి. ఇటువంటి సహకార సంఘాల ద్వారా ఉత్పత్తి గూడా ఎక్కువగా కొనసాగుతుంది.

నగరాలలోను, పట్టణాలలోను ప్రజల సౌకర్యార్థం అనేక ఆర్టెల్ సహకార సంస్థలు స్థాపించబడ్డాయి, దర్జీలు, చర్మకారులు, ఫొటోగ్రాఫులు, సుంగళ్ళు, చాకళ్ళ సహకార సంఘాలు ఇటువంటివి. గృహోపకరణాలు, వంట చేసుకొనే గిన్నెలు మొదలైనవి తయారుచేయడానికి గూడా సహకార సంఘాలు ఉన్నాయి.

కళాత్మకమైన చేతి పనులను చేసే సహకార సంఘాలకు ప్రత్యేకమైన స్థానం ఉన్నది 17వ శతాబ్దానికి చెందిన చేతిపని కళాకారులు మాస్కో, ఇవనోవా, వ్లాదిమిర్ మండలాల్లో లక్కమీద, కాగితంతోను చేస్తూ వచ్చిన చేతిపనులు దేశం బయట కూడా ప్రఖ్యాతిని గాంచాయి. ఒలోన్దా మండలం లేసును తయారుచేయడంలో ప్రఖ్యాతిని గాంచింది. మధ్య ఆసియా పబ్లిక్‌లలో తయారయ్యే తివాసీలు ప్రపంచ ప్రఖ్యాతిని పొందాయి.

సోవియట్ దేశ సహకార సంఘాలు రిపబ్లిక్‌ల తక్షణ అవసరాలకు కావలసిన వస్తువులను తయారు చేయడమే గాక, ఇండ్లల్లో అవసరమయ్యే వస్తువులను గూడా తయారుచేస్తుంటాయి. ఈ విధంగా అవి ప్రజలకు తోడ్పడుతున్నాయి.

ఉత్పత్తి దారుల సహకార సంఘాలతో పాటు సోవియట్ దేశంలో వ్యవసాయ సహకార సంఘాలు కూడా బాగా ప్రచారంలో ఉన్నాయి. చిన్న రైతుకుటుంబాలు బచ్చికంగా చేరి సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను స్థాపించుకొన్నాయి. అటువంటి సహకార సంఘాల్లో జరిగే ఉత్పత్తి, వాటికి చెందిన యంత్రాలు సమిష్టి ఆస్తిగా ఉంటాయి, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలకు భూమి ఉచితంగా ఇవ్వబడుతుంది. ఆ భూమి ప్రభుత్వం, ప్రజలఆస్తిగా ఉంటుంది.

క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వ చర్యలు

కేంద్ర మంత్రి కర్మార్కర్ వివరణ

భోపాల్, జూలై 9

రెండవ పంచవర్ష ప్రణాళిక ముగిసే నాటికి దేశంలో 800 క్షయ ఆస్పత్రులు నిర్మించాలని ప్రభుత్వం నిశ్చయించినట్టు కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ నేడు ఇక్కడ వెల్లడించారు.

క్షయ ఆస్పత్రులన్నింటిలో ఎక్స్‌రే యంత్రాలను అమర్చాలనీ, వ్యాధి పీడితులకు ఇంటి వద్ద వైద్య సౌకర్యం ఏర్పాటు చేయాలనీ కూడా నిశ్చయించబడినట్టు ఆయన తెలియజేశారు.

కనీసం ప్రతి జిల్లాలోనూ ఒక క్షయ ఆస్పత్రి అయినా ఉండటం అవసరమని ఆయన అన్నారు. క్షయ వ్యాధి వల్ల యేటా దేశంలో ఐదు లక్షల మంది మరణిస్తున్నారనీ, పై చర్యలను గైకొనటంవల్ల వచ్చే 15 సంవత్సరాలలో వ్యాధిని కొంతవరకైనా అరికట్టవచ్చునని ఆయన అన్నారు.

మూడవ పంచవర్ష ప్రణాళికలో జిల్లాలలోని ఆస్పత్రులకు మరింతగా పరికరాలు, సామగ్రి సమకూర్చబడగలవని ఆయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వబడగలదని ఆయన అన్నారు.

పల్లెప్రాంతాలలోని వాటర్ వర్క్సు కార్యక్రమాలకు మూడవ ప్రణాళికలో అధిక ప్రాముఖ్య మివ్వబడుతుందని కూడా ఆయన తెలియజేశారు.

అయితే ఈ పథకాలన్నీ అమలు జరిపే విషయం అందుబాటులో ఉన్న ధనాన్నిబట్టి ఉంటుందని ఆయన అన్నారు.

అస్సాం వరద బాధితులకు సహాయం

శ్రీమతి కమలా సంజీవరావు విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 8

అస్సాంలో వరద బాధితుల కోసం ధనరూపంలోను, వస్తురూపంలోనూ సహాయం చే

అమెరికా, ఫ్రాన్స్ నాయకుల మధ్య చర్చలు

ఐసెన్‌హోవర్ వాంఛ

వాషింగ్టన్, జూలై 7

ఫ్రాన్స్, అమెరికా దేశాల మధ్య సమస్యలను గూర్చి చర్చలను జరపటానికి గాను జనరల్ డిగాల్‌తో సమావేశం కావాలని తాను వాంఛిస్తున్నట్టు అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు తిరిగి ప్రకటించారు.

ఫ్రాన్స్ నుంచి అమెరికన్ విమానాలు ఉపసంహరించబడకపోయన్న ప్రకటనపై విలేఖరుల గోష్ఠిలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఫ్రాన్స్‌లో అణ్వస్త్రాలను నిలవచేయటానికి ఫ్రెంచి ప్రభుత్వం వ్యతిరేకించిన కారణంగా అమెరికా తన విమానాలను ఉపసంహరించుకోవటం జరిగినది.

Dr. S. M. Luqman

డా. ఎస్. ఎమ్. లఖ్మాన్

శాస్త్ర సమ్మతమైన, కచ్చితమైన కంటి చికిత్సకు, ఇతర కంటి అవసరాలకు ఆంధ్రప్రదేశ్‌లో సుప్రసిద్ధులు.

జనతా ఆప్టిక్స్

ప్రొపయిటర్: ఎస్. ఎం. లఖ్మాన్
నిజాంపాహిరోడ్, ఫోన్ నెం: 6.41
వారితో సంప్రదించండి.

రు. 6/- కు వాచీ



15 జ్యూయల్ రిస్టు వాచీ ఏడు గ్యారంటీతో రు. 6-కు మీకు రెయిన్‌సిస్టమ్ స్కీము క్రింద దొరుకును. పోస్టేజి అదనం. మా కామినీ సెంటు ప్రచారం చేయడానికి ఈ స్కీము ప్రవేశ పెట్టబడినది. పూర్తి సంతృప్తి కలుగును. లేనిచో సొమ్ము వాపసు. నేడే వ్రాయండి:
LONDON COMMERCIAL Co
P. B. 2 (W-55) AMRITSAR

కావలెను

షాద్‌నగర్‌లో "ఆంధ్రజనత" దిన పత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు, ధరావతు చెల్లించ గల ఏజెంటు కావలెను.
మేనేజరు,
"ఆంధ్ర జనత"
గాంధీభవన్, హైదరాబాద్

ఏజంట్లు: రాడి అండ్ కో
20 సుంకురామచెట్టివీధి, మద్రాసు-1
ఆంధ్ర ఏజంట్లు: పెన్ ఇండియా
-: విజయవాడ :-

రాజధాని వార్తలు

హైదరాబాద్, జూలై 10

నగర పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ పెద్దరెడ్డి నిన్నటిదినం లిబర్టీటాకీస్ వెనుక ఉన్న గుడివెపై దాడిజరిపి రాజసింగ్ అనే వ్యక్తితో పాటు మరి నలుగుర్ని జూదం ఆడుతుండగా పట్టుకొని అరెస్టు చేశారు. అరెస్టు కాబడ్డ వ్యక్తులు డబ్బెట్టి పేకాట ఆడుతున్నారట. పోలీసులు వారివద్ద నుంచి 50 రూపాయలు స్వాధీనం చేసుకొన్నారు.

○ ○ ○

వ్యభిచార వృత్తి సాగిస్తున్న నలుగురు స్త్రీలను పోలీసులు మొన్నటిదినం (రాత్రిపూట) అబిడ్‌రోడ్డులో ఒకటాక్సీలో వెళుతుండగా పట్టుకొని అరెస్టు చేశారు. పైనలుగురు స్త్రీలు గండిపేట నుంచి తిరిగి వస్తున్నారట. పోలీసులు ముందే వర్తమానం తెలుసుకొని వారిలో వారిని అటకాయించి అరెస్టు చేశారు.

○ ○ ○ ○

జంటనగరాలలో జూదానికి పేరు మోసిన సేటి గోవర్ధన్ అనే వ్యక్తితో పాటు మరో అరుగురు ప్రముఖ వ్యాపారస్తులపై సిటీ మెజిస్ట్రేట్ కోర్టులో [4వ] కేసు దాఖలు చేశారు. ఇతర వ్యక్తుల పేర్లు: జి. రామయ్య, అడ్డోమాల్, అహమ్మద్ అలీ, కచూరీలాల్, భగవాన్‌లాల్.

అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శ్రీ పెద్దరెడ్డి సహాయంతో గత నెల జూన్ 22 వ తేదీ రాత్రి గౌలిగూడాలోని సేట్ గోవర్ధన్ ఇంటిపై పడుగురు వ్యక్తులు "రమీ" ఆడుచుండగా పోలీసులు దాడిజరిపారు.

○ ○ ○ ○

గౌలిగూడా చమన్ వద్ద ప్రాంతంలో కాటన్ జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులు, అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శ్రీ పెద్దరెడ్డి సహాయంతో పోలీసులు నిన్నరాత్రి అరెస్టు చేశారు. అరెస్టయిన వ్యక్తుల పేర్లు: అజయ్య, వాసిస్, రాములు, శివాజీ.

వీరు కాటన్ జూదాన్ని సాగించేవారెట్లనీ, ప్రజల దగ్గరనుంచి పందెడబ్బు వసూలు చేస్తూంటారనీ పోలీసులు అన్నారు. అలా వసూలు చేసిన 50 రూపాయలను పోలీసులు వశపరచుకున్నారు.

○ ○ ○

పశువుల్ని దొంగిలించటంలో పేరు మోసిన బి. చిత్తారి అనే వ్యక్తిని చిలకలగూడా పోలీసులు నిన్నటిదినం అరెస్టు చేశారు. మహమ్మద్‌గూడా ప్రాంతంలో ఒక ఇంట్లోనుంచి మేకను ఎత్తుకుపోతుండగా పోలీసులు అతన్ని పట్టుకొని అరెస్టు చేశారు.

హుస్నాబాద్ బ్లాకులో కాంగ్రెస్ గెలుపు

కరీంనగరం, జూలై 7

కరీంనగరం జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల కార్యక్రమం గత నెల ఆఖరివారాంతానికి ముగిసింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నూటికి 70 పంచాయతీలు పోటీలేకుండానే గెలిచింది. మిగతా వాటిలో ప్రతిపక్షాల, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీజరిగింది. హుస్నాబాద్ బ్లాకులో కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య ముఖాముఖి పోటీ జరిగింది. మొత్తం 82 గ్రామాలలో పంచాయతీలు ఏర్పడ్డవి. ఇందులో వెనుక పంచాయతీలుగల గ్రామాలు ఆరు. ఒక గ్రామంలో తప్ప అన్ని పాతపంచాయతీలను కాంగ్రెస్ గెలుచుకొన్నది. ఇక కొత్తగా ఏర్పడ్డ 26 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగినవి. కమ్యూనిస్టులకు బలమైన కేంద్రాలలో సైతం ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు. 26 గ్రామాలలో 5 మాత్రమే కమ్యూనిస్టులు గెలుచుకోగా మిగతా గ్రామాలలో కాంగ్రెస్ విజయం గాంచడంవల్ల జిల్లాలోని ప్రజలలో ఇక కమ్యూనిస్టులకు స్థానం లేదని గుర్తించబడినది. గత రెండు జనరల్ ఎన్నికలలో ఈ నియోజక వర్గంలో నుండి కమ్యూనిస్టులే గెలుస్తూవచ్చారు. ఈ తడవ గూడా జిల్లా కమ్యూనిస్టు నాయకత్వం తమ శక్తి గాకా కేంద్రీకరించి పనిచేసినా ఫలితం లేకపోయింది. కంచుకోటగా భావించుకొన్న హుస్నాబాద్ బ్లాకులో కమ్యూనిస్టు పార్టీ కూలిపోవటం నాయకత్వంలో కలవరం కలిగించినది. కాంగ్రెస్‌కు విజయం చేకూర్చాలని, ఈ మధ్య కమ్యూనిస్టు పార్టీ నుండి నాయకులు వచ్చిన శ్రీ బి. నర్సింలు, మరి కొందరు కార్యకర్తలు సర్వశక్తులు కేంద్రీకరించి కృషి చేసారు.

ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ

టెండరు నోటీసు

52 శాతం శక్తుగల కడపా మొత్తం సుగర్స్‌ను కలిగిన 10,000 టన్నుల "మొలాసెస్" సప్లయి చేయడానికి టెండర్లు కోరబడుచున్నవి. ఈ మొత్తాన్ని 1960 మార్చి నుంచి జూలై నెలల మధ్య షక్కర్‌నగర్ [సిం, రై. మీ. గే) లోని ప్రభుత్వ పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ వద్ద సప్లయి చేయవలెను. కేంద్ర, స్థానిక పన్నులు కలుపుకుని, టాంకు వాగన్లలో గాని బ్యారెల్స్‌లో గాని ఎఫ్. ఓ ఆర్. షక్కర్‌నగర్ పద్ధతిపై రేటును పేర్కొనవలెను. రవాణా ఏర్పాట్లన్ని సరుకును సప్లయి చేసేవారు చేసుకోవాలి.

టెండర్లను రు 1,000 ధరావతు మొత్తంతో 1959 జూలై 28 వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు తీసుకొనబడును.

పోస్టుబాక్స్ 117,
అబిడ్‌రోడ్, హైదరాబాద్ వర్కింగ్ ఆఫీసర్

అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని డాంగే విజ్ఞప్తి

కలకత్తా, జూలై 9

ప్రజాస్వామ్య సూత్రాలలో మొదటిది సమానత్వమని, ప్రధాని నెహ్రూ, ఇతర కాంగ్రెస్ నాయకులు ఆ సూత్రాన్ని ఆచరణలో పెట్టాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్.ఎ డాంగే నేడు కోరారు.

కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ఒక ర్యాలీలో ప్రసంగిస్తూ కేరళ మంత్రి వర్గం రాజీనామా చేయాలని వారు నిఖంగానే కోరుతున్నట్టయితే ఇతర చోట్ల లో కాము కూడా అలాటి పరిస్థితినే ఎదుర్కొటానికి సిద్ధపడాలని ఆయన అన్నారు.

"మేము రాజీనామా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాము. అయితే కేరళలో మీరే మార్గం అవలంబిస్తారో ఇతర రాష్ట్రాలలో అలాగే చేయాలి" అని ఆయన అన్నారు.

రాజ్యాంగాన్ని సవరించటం శాసన సభ్యులను వాపసు పిలిపించే ఏర్పాటు చేయటం మంచిదని ఆయన సూచించారు. ఈ పద్ధతి ప్రజాస్వామ్య పద్ధతి అని ఆయన అన్నారు.

ఈ సూచనను వివరిస్తూ ఒక నియోజక వర్గంలో 30 శాతం ఓటర్లు ఆ నియోజక వర్గం నుంచి ఎన్నుకోబడిన శాసన సభ్యుడు వాపసు వచ్చేయాలని కోరినట్టయితే అక్కడ తిరిగి ఎన్నికలు జరపాలని ఆయన అన్నారు.

కేరళలో కమ్యూనిస్టులకు మెజారిటీ ఓట్లు రాలేదన్న ఆరోపణ ఒకటి ఉన్నదని, ఇతర రాష్ట్రాలలో 10 శాతం ఓట్లు కూడా రాని పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇతర రాష్ట్రాలకు ఆ పద్ధతినే వర్తింపచేయవలసి ఉంటుందని, లేని పక్షంలో కొన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజీనామా ఇవ్వవలసి ఉంటుందని ఆయన అన్నారు.

కేరళ ఉద్యమం ప్రజావెల్లువ అనటం హాస్యాస్పదమని ఆయన అన్నారు. "ఒక రోజు సమ్మెలో 10 వేల మంది పాల్గొని 10 వేల మంది కైళ్ళకు వెళ్ళి, కొన్ని చోట్ల బస్సులు నిలవేయబడినంత మాత్రాన మంత్రి వర్గం రాజీనామా ఇవ్వాలని అంటే పరే మేం రాజీనామా ఇవ్వటానికి సిద్ధమే కాని ఇతర రాష్ట్రాలలో ఆ పద్ధతినే అనుసరించాలి" అని ఆయన అన్నారు.

కేరళ ప్రభుత్వం పై ఆరోపణ పత్రం సిద్ధపరచబడిందని, అదే ముఖ్యమైతే కాంగ్రెస్ మంత్రి వర్గాలు కూడా ఆరోపణ పత్రాలను ఎదుర్కొటానికి సిద్ధపడాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, ప్రస్తుత మంత్రులు అసులలో వచ్చిన మార్పులపై నిష్పాక్షిక విచారణ జరిపించటానికి ప్రధాని అంగీకరిస్తారా అని ఆయన ప్రశ్నించారు.

కేరళ పరిస్థితిపై ప్రధాని నెహ్రూ ప్రకటన

అజయ ఘోష్ విమర్శ

త్రివేండ్రం, జూలై 9

ప్రధాని నెహ్రూ చేసిన కొన్ని ప్రసంగాలు కేరళలో అరాజకాన్ని, శాసనధిక్కారాన్ని ప్రేరేపించాయని చెప్పటానికి విచారిస్తున్నానని భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ నేడు ఇక్కడ అన్నారు.

కేరళలో రాష్ట్రపతిపరిపాలనఅవసరమనిపించేటట్టు, ఉద్రిక్త వాతావరణం కొనసాగించబడుతున్నదని ఆయన అన్నారు.

గత్యంతరం లేని పక్షంలో కేరళలో కేంద్ర జోక్యం తప్పదన్న ప్రధాని నెహ్రూ ప్రకటనను ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇలా బెదిరిస్తుండటం వల్లనే కేరళలో ప్రతిపక్షాలకు అంతధైర్యం వచ్చినదని ఆయన అన్నారు. అదే కారణంతో ప్రతిపక్షాలు ప్రజలకు వ్యతిరేకంగా దోపిడీ విధానాన్ని సాగిస్తున్నారని శ్రీ ఘోష్ ఆరోపించారు.

కేరళలో ప్రతిపక్షాలు ఉద్యమాన్ని విరమించాలనటానికి బదులు ప్రజాస్వామ్య విరుద్ధంగా మంత్రివర్గం రాజీనామాచేయాలని శ్రీ నెహ్రూ అన్నారని ఆయన విమర్శించారు, కేరళలో ప్రజాస్వామ్యం నశిస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నందుకు ఆయన ఆక్షేపించారు.

కేరళలో పరిస్థితికి కాంగ్రెస్ బాధ్యత

రాష్ట్ర ఆరోగ్య మంత్రి ఆరోపణ

పాలఘాట్, జూలై 9

కేరళలో ప్రస్తుత పరిస్థితికి కాంగ్రెస్ పార్టీయే కారణమనీ, ప్రముఖ కాంగ్రెస్ వాదులందరికీ ఇందులో బాధ్యత కలదనీ కేరళ ఆరోగ్య శాఖా మంత్రి డాక్టర్ ఎ.ఆర్. మీనన్ నేడు ఇక్కడ అన్నారు.

కేరళ వ్యవహారంలో జోక్యం చేసుకొనే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదనీ, కమ్యూనిస్టు మంత్రి వర్గం ఎట్టి పరిస్థితులలోనూ రాజీనామా చేయబోదనీ ఆయన అన్నారు.

పాకిస్తాన్ దళాల కాల్పుల విస్తృతి

పిల్లాగ్, జూలై 9

కైస్తియా కొండలకు చెందిన కబార్, ఖాసిలపైన గత మూడువారాలనుంచి పాకిస్తాన్ దళాలు అంతకంతకు మితిమీరి సాగిస్తున్న కాల్పులు విస్తృతం అయినవని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

సరిహద్దు ప్రాంతాలనుంచి కొంత మంది ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తేరి అక్కడ వారికి తగిన సహాయం ఇస్తున్నారని కూడా అదే అధికారులు తెలియ జేశారు.

ఐ.ఎన్.టి.యు.సి.కి అత్యధిక సభ్యత్వం

న్యూఢిల్లీ, జూలై 7

మన దేశంలో ఉన్న కార్మిక సంఘాలలో 1958 మార్చి నాటికి అన్నిటికంటె ఐ.ఎన్.టి.యు.సి లోనే ఎక్కువ మంది సభ్యులున్నట్టు ప్రధాన లేబర్ కమిషనర్ తీసిన లెక్కలనుబట్టి తేలినది.

సంఖ్యా వివరాలు ఇలా ఉన్నాయి:

ఐ.ఎన్.టి.యు.సి.	8,98,527
ఎ.ఐ.టి.యు.సి.	5,17,806
హిందూ సభ	1,84,084
యు.టి.యు.సి.	80,845

అరుణోదయ సంగీత నాట్యమండలి

విజయవాడ, జూలై 5

అరుణోదయ సంగీత నాట్యమండలి కార్యవర్గం ఇటీవల శ్రీ ఇవటూరి శేషేశ్వరరావుగారి అధ్యక్షతన సమావేశమై యీ దిగువ తీర్మానాలను ఆమోదించింది:

ప్రముఖ కళావేత్త, నటకులపితామహుడైన గోపాలంగారి ఆకాల మరణానికి సంతాపము వెలిబుచ్చుతూ, వారి ఆత్మ శాంతికి భగవంతుని ప్రార్థిస్తూ తీర్మానించడమైనది

"అరుణోదయ"14వ వార్షికోత్సవం ఆగస్టు నెలలో జరుపుటకున్నూ, సదరు వార్షికోత్సవమునకు అధ్యక్షులుగా శ్రీ ఆర్. వి. రామకృష్ణరావుగారిని ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు), ప్రారంభకులుగా గౌ॥ శ్రీ నీలం సంజీవరెడ్డి (ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి)గార్లను కోరటానికి. ఆ సందర్భములో ప్రముఖనటులు శ్రీ అద్దంకి శ్రీరామమూర్తిగారిని సన్మానించటానికి, ప్రముఖ కళావేత్తలను, నటులను అర్టిస్టులను ఆహ్వానించటానికి తీర్మానించడమైనది.

ధరవరలు

కొత్తూరు సీతయ్య షాపు

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.
శుక్రవారం 10-7-59

సన్నబియ్యంలో తరువిత	66-0-0 87-0-0
దొడ్డు బియ్యం	68-0-0 64-8-0
బియ్యం అక్కుర్లు	66-0-0 68-0-0
19 నెం. బియ్యం	66-0-0 66-12-0
గొట్టె బియ్యం	60-0-0 61-0-0
తెల్ల జొన్నలు	48-4-0 49-0-0
చిట్టి "	41-0-0 43-0-0
పసుపు	86-0-0 75-0-0
కందులు	57-8-0 65-0-0
మినుములు	54-8-0 55-8-0
శనగలు	54-8-0 56-8-0
ఉలవలు	40-0-0 —
బెల్లము	64-0-0 68-0-0
మిర్చి	282-0-0 265-0-0
చింతపండు	120-0-0 160-0-0
ఉల్లిగడ్డ	18-0-0 21-0-0
గోధుమలు	84-0-0 92-0-0
నువ్వులు	100-0-0 105-0-0
ఇలాతిపలుకు చి॥	68-0-0 69-0-0
ఇలాతిపలుకు పె॥	99-0-0 102-0-0
అమిచాలు	64-8-0 65-0-0
వత్తిగింజలు	41-8-0 —
మూకె (12 సేర్లు)	18-8-0 —
కందిపప్పు పె॥	90-0-0 92-0-0
కందిపప్పు చి॥	68-0-0 84-0-0
మినపపప్పు	75-0-0 76-0-0
పెసరపప్పు	85-0-0 87-0-0
శనగపప్పు	57-0-0 58-0-0
సిరశనగపప్పు	67-0-0 78-0-0
ధనియాలు	142-8-0 168-12-0
యిలాతికాయ	70-0-0 —

వెండి, బంగారం ధరలు

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి, బంగారం నగల వర్తకులు
సిద్ధిఅంబర్ బజార్, హైదరాబాద్

తేజాపు బంగారం	117-75
కిసాన్ మార్కు బిస్కెట్	118-00
వెండి తు 100కి	194-00
వెండి తు 1కి	1-97
నవరత్న	78-00

ఆకాశవాణి

ఆదివారం, జూలై 12, 1959

హైదరాబాద్ (ఎ)

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (గ్రా. కి) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తి రంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 మందాకిని-సంస్కృత కార్యక్రమము 7-30 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 శంకర్: సితార్ 8-45 పిల్లలకు కొత్తపాటలు (ఉర్దూ) 9-00 పిల్లల కార్యక్రమము (ఉర్దూ) 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్ర జగత్ (గ్రా.కి.) 1-00 రంగపల్లి, తక్కపిల్లని పెంచుదాం: నాటిక. మీరుకోరిన పాటలు ఇష్టాగోష్ఠి మంగళం 1-30 జానపద గేయాలు (స్టూ.బి.) 1-50 తెలుగులో వార్తలు 2-00 శాస్త్రీయ సంగీతం (గ్రా.కి.) 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం: నాటిక 3-00 తరుణ భారతి 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నగరవాణి, వెయిటింగ్ రూమ్: నాటిక నగరవిశేషాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడములో కార్యక్రమము 7-30 ఉర్దూ నాటిక 8-00 చిత్రసీమ (గ్రా. కి.) 8-30 విషయ సూచిక (ఢిల్లీనుండి రిలే) 8-50 సుగమ సంగీతం (గ్రా. కి) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 జానపద గేయాలు (విజయవాడ నుండి రిలే) 9-50 సుగమ సంగీతం (స్టూ.కి) 10-00 భక్తి రంజని 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 జయలక్ష్మి సంతానం 9-30 ప్రసార సమాప్తి.

80.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతం (గ్రా.కి.) 2-20 హైదరాబాద్ ఏ వలె 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైదరాబాద్ ఎ వలె 9-15 ఆర్. జానకీదేవి 9-30 హైదరాబాద్ ఎ వలె 10-10 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు; వాద్య సంగీతం 6-40 భక్తి రంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 మందాకిని: సంస్కృత కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 7-30 బాలమురళీ కృష్ణ మేళరాగ కీర్తనలు 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పాలవెల్లి, తండ్రీ కొడుకుల—గాడిద నాటిక 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 2-30 జగ్గయ్యపేట భాసిం సాహెబ్, బృందం: కర్ణాటక బ్యాండు 1-00 రంగపల్లి (హైదరాబాద్ నుండి రిలే) 1-30 నారాయణ్‌రావు వ్యాస్ (గ్రా.కి.) 1-50 తెలుగులో వార్తలు 2-00 లలిత సంగీతం [స్టూ కి] 2-20 బాలవినోదం (హైదరాబాద్ నుండి రిలే) 3-00 సుశీల అచ్యుతరామన్ [మద్రాస్ నుండి రిలే] 4-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-40 లలిత సంగీతం: అప్పనభొట్ల వరప్రసాద్ 8-00 శిష్టు శ్రీరామశాస్త్రి: వీణ 8-30 రేడియో వార్తాహారిణి 8-45 గాత్రసంగీతం (గా. కి.) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 లలిత సంగీతం: అప్పనభొట్ల వరప్రసాద్ 9-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు 9-50 విరామ సంగీతం (గ్రా.కి) 10-00 భక్తిరంజని 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆంధ్ర ప్రదేశ్‌లో వనమహోత్సవం

హైదరాబాద్, జూలై 9

రాష్ట్రంలోని 20 జిల్లాలలో వనమహోత్సవవారం లోగా 93 లక్షల చెట్లను నాటాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినది.

శ్రీకాకుళంలో మిగతా జిల్లాల కంటే ఎక్కువ చెట్లు నాటబడుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో మొత్తం 19 లక్షల చెట్లు నాటబడాయి. నెల్లూరులో 15 లక్షల చెట్లు నాట బడుతున్నాయి.

బెర్లిన్ సమస్యపై శిఖరాగ్ర చర్చలు

బ్రిటిష్ వైఖరిపై మాక్మిలన్ వివరణ

లండన్, జూలై 8

రష్యా వారిచే నిర్ణయాలు గైకొనే అధికారం ప్రధాని క్రుశ్చేవ్ ఒక్కడికే కలదని తాము విశ్వసిస్తున్నామనీ, అందువల్లనే శిఖరాగ్ర సమావేశానికి సుముఖంగా ఉన్నామనీ బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ నేటిరాత్రి కామన్స్ సభలో అన్నారు.

"బెర్లిన్ సమస్య చర్చనీయాంశాలలో ఒకటి కావచ్చు ముందు ప్రధానంగా వాటిని చర్చించి తర్వాత వాటికంటె అంతర్గతంగా ఉన్న ఇంకా పెద్ద విషయాల జోతికి పోవచ్చు" అని ఆయన అన్నారు.

బెర్లిన్ విషయంలో శాశ్వతికంగానైనా, ప్రతిష్టంభన సడలించటానికైనా ఏదో ఒక పరిష్కార మార్గం కుదిరినపక్షంలో మరింత పెద్ద సమస్యలను తరువాత పరిష్కరించ వచ్చునని ఆయన అన్నారు.

శ్రీ హుమాయూన్ కబీర్ మాస్కో చేరిక

మాస్కో, జూలై 8

భారత సాంస్కృతిక, వైజ్ఞానిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నేడు మాస్కో చేరుకొన్నట్టు టాస్ వార్తా సంస్థ ప్రకటించినది.

సోవియట్ సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఆయన ఇక్కడకు వచ్చారు.

అమెరికా ఆర్థిక సహాయం బిల్లు

సెనేట్ ఆమోదం

వాషింగ్టన్, జూలై 8

మిత్ర దేశాలకు సైనిక, ఆర్థిక సహాయం చేయటానికిగాను 3,584 మిలియన్ల డాలర్లు కేటాయించబడిన బిల్లును అమెరికా సెనేట్ నేడు ఆమోదించినది.

ప్రతినిధుల సభ బిల్లును ఇదివరకే పరిశీలించినది. అయితే ప్రస్తుతం సెనేట్ ఆమోదించిన మొత్తం ప్రతినిధుల సభ ఆమోదించిన మొత్తం కంటె కొంత ఎక్కువగా ఉన్నది. తేడాల పరిష్కారానికి చర్చలు జరుగుతాయి.

ఉత్తర మలయాలో తిరుగుబాటుదార్లపై సైనికుల దాడులు

ఇపో (ఉత్తర మలయా) జూలై 9

ఉత్తర పెరాన్ రాష్ట్ర అడవులలోని తిరుగుబాటుదార్లను హతమార్చటానికి గాను పేలాది మంది కామన్వెల్త్, మలయన్ సైనికులు కేంద్రీకరించబడుతున్నట్టు వార్తలు వచ్చాయి.

180 చేల మంది ప్రజలు నివసిస్తున్న 500 చదరపుమైళ్ళ మేర ప్రాంతంలో తిరుగుబాటుదార్లను తుదముట్టించటానికి ఆరు బటాలియన్ల సైనికులు నియమించబడినట్టు అధికార వార్తల వల్ల తెలుస్తున్నది.

పెరాన్ ప్రాంతంలో 12 సంవత్సరాల క్రితం కమ్యూనిస్టు తిరుగుబాటు ప్రారంభమైనది. ఇప్పటికీ మిగతా ప్రాంతాలకంటే తిరుగుబాటు విషయంలో ఇదే చాలా అధ్వాన్నంగా ఉన్నది. పుష్టికరంగా ఉన్నట్టు చెప్పబడుతున్న తిరుగుబాటు గెరిల్లాలను పట్టుకొంటే వేలకొద్దీ ధనం ముట్టజెప్పబడుతుందని ప్రకటించబడినది.

అయితే, గెరిల్లాలు దాక్కొన్న ప్రదేశాలను కనుక్కొని వారిని పట్టుకోవటం అసాధ్యమనీ, ఇంతకాలం నుంచీ ప్రయత్నాలు జరిగితే ఇద్దరంటే ఇద్దరే చంపివేయబడ్డారనీ తెలుస్తున్నది.

పాకిస్తాన్‌లో మాజీ మంత్రుల విచారణ

ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడుతుందట

లాహోర్, జూలై 9

అక్రమ చర్యలు సాగించినట్టు ఆరోపించబడిన మాజీ మంత్రులను, రాజకీయ వేత్తలను విచారించటానికి గాను రెండు నెలల్లో ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడుతుందని నిశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ అక్తర్ హుసేన్ నిన్నటి దినం ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

దీనికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం అవసరమైన సమాచారాన్ని సేకరిస్తున్నదని ఆయన అన్నారు

బొంబాయి జూలై 9

దూర ప్రాశ్యంలో రెండు పెద్ద దైన ఒక పాల సరఫరా కేంద్రం ఇక్కడ వచ్చే సంవత్సరం స్థాపించబడుతుంది.

లఘు పరిశ్రమల వారు
మీ ఫ్యాక్టరీ పేరు రిజిష్టరు చేయించుకోండి

మీ పేరు రిజిష్టరు చేయించుకొని ప్రభుత్వం నుండి సాంకేతిక విక్రయ, ఆర్థిక మొ॥ సహాయాలు పొందండి శాస్త్రీయ పద్ధతులలో మీ ఫ్యాక్టరీని అభివృద్ధి చేసుకోండి

మీకు సహాయం చేసే వారు

సాంకేతిక సహాయానికి — లఘు పరిశ్రమల సేవా సంస్థలు
(న్యూఢిల్లీ, కలకత్తా, మద్రాసు, బొంబాయి లూధియానా, కాన్పూరు, గౌహతి, పాట్నా, కటక్, ఇందోరు, తిరువనంతపురం, బెంగుళూరు, హైదరాబాదు, జయపూరు, శ్రీనగర్)

విక్రయ సదుపాయాలకు — జాతీయ లఘు పరిశ్రమల వ్యవస్థ
(న్యూఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తా)

ఆర్థిక మొ॥ సహాయానికి — రాష్ట్రాలలోని పరిశ్రమలశాఖ డైరెక్టర్లు

రిజిస్ట్రేషను ఫారములకు ఈ క్రిందివారికి వ్రాయండి:

పరిశ్రమల శాఖ డైరెక్టరు
లేక మీ రాష్ట్రంలోని జిల్లా పరిశ్రమల ఆఫీసర్లు

DA 59/51

ముద్రణ * ప్యాకింగ్
లేఖనము * డ్రాయింగులకు

సిర్పూరు కాగితమును

ఉపయోగించండి

ఆర్ట్ పేపర్, క్రోమోబోర్డ్‌లతో సహా అన్ని రకములైన కాగితములను తయారు చేయువారు

క్రీమ్‌లెయిడ్, కలర్ ప్రింటింగ్

మా ప్రత్యేకత

ది సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్

సిర్పూర్-కాగజ్‌నగర్, సెంట్రల్ రైల్వే.

కేరళలో పత్రికా స్వాతంత్ర్యానికి ముప్పు

జర్నలిస్టు నాయకుల ప్రకటన

కొట్టాయం, జూలై 9

కేరళ ప్రభుత్వం పత్రికా స్వాతంత్ర్యాన్ని భగ్నపరుస్తున్నందుకు గాను "మళయాళం మనోరమ" పత్రిక చీఫ్ ఎడిటర్, అఖిల కేరళ పత్రికల సంఘాధ్యక్షుడు అయిన శ్రీ కే. ఎమ్. చెరియన్, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు శ్రీ కె. పి. శే విషరోడి నేడు తీవ్ర అసంతృప్తి తెలియజేసారు.

శ్రీ చెరియన, శ్రీ విషరోడి విడిగా ప్రకటనలు చేసారు. జర్నలిస్టుల న్యాయసమ్మతమైన విధులలో పోలీసులు అక్రమంగా జోక్యం చేసుకొంటున్నారనీ, జర్నలిస్టులపై "దాడులు" జరుగుతున్నాయనీ, ఇటువంటి సంఘటనలవల్ల కేరళలో పత్రికల ప్రాథమిక స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు పోలీసుల వల్ల ముప్పు వాటిల్లుతుందని కనిపిస్తున్నదనీ వీరు ఆరోపించారు. త్రివేంద్రంలోని ఒక పత్రికా విలేఖరి పోలీస్ స్టేషన్‌కు విలువింత జరిగిన సంఘటనను గూర్చి రెండు ప్రకటనలలోనూ ప్రస్తావించబడినది. చెరియత్తుశాలలో పోలీసు శాఖలకు సంబంధించి పై విలేఖరి తన పత్రికకు వ్రాసిన ఒక రిపోర్టును గూర్చి ప్రశ్నించటానికాను ఆయన పోలీస్ స్టేషన్‌కు పిలిపించబడ్డారు. బస్సుపై పికెటింగ్ జరుగుతున్న దృశ్యాన్ని ఫోటోతీస్తున్న ఒక పత్రికా ఫోటోగ్రాఫర్ నుంచి కెమేరాను పోలీసులు లాగివేసుకొన్న సంఘటనను గూర్చి కూడా ప్రకటనలలో ప్రస్తావించబడినది. పోలీసులు ఫోటోగ్రాఫర్ వద్దనుంచి కెమేరాను తీసుకొని అందులోని ఫిల్మును తీసి పారవేసినట్లు చెప్పబడుతున్నది.

ప్రజా ఉద్యమాన్ని అణచివేయటానికి కేరళ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలలో కొత్త ఘట్టం ప్రారంభమైనదనీ, పత్రికల స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను భగ్నంచేసే కొన్నిప్రభుత్వ చర్యలే ఇందుకు కారణమనీ శ్రీ చెరియన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. తమ పత్రికా ఫోటో గ్రాఫర్లపై ఓరి పట్ల పోలీసులు అమర్యాద కరంగా, మోటుగా ప్రవర్తించారనీ, విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తున్న ఒక పత్రికా ప్రతినిధి ఇలా అవమానించబడటం ప్రాథమిక హక్కులను భగ్నం చేయటమేనని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

త్రిచూర్ జర్నలిస్టుల ఆక్షేపణ

"మళయాళ మనోరమ" పత్రిక ఫోటో గ్రాఫర్ శ్రీ ఎమ్. కె. జాన్ తన విధులను నిర్వర్తిస్తుండగా పోలీసులు అమర్యాదకరంగా ప్రవర్తించినందుకు త్రిచూర్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు నేడు తమ తీవ్ర ఆక్షేపణను తెలియజేసారు. శ్రీ జాన్ కెమేరాను లాగివేయటమేగాక, అందులోని ఫిల్మును పోలీసులు తీసిపారవేసారనీ, తత్కారణ ఆయనను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారనీ తెలుపబడుతున్నది.

త్రిచూర్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం తొమ్మిదవ తేదీన త్రిచూర్‌లో సమావేశమై ఒక తీర్మానంలో పోలీసుల పై ఖరిని ఖండించినది. జర్నలిస్టుల ప్రాథమిక హక్కులకు పోలీసు భంగం వాటిల్లజేయటంపట్ల తీర్మానంలో ఆందోళన వ్యక్తం చేయబడినది.

జీలంనది నీటి మట్టం తగ్గుదల

శ్రీనగర్, జూలై 8

జీలంనది నీటి మట్టం నేడు చాలా వరకు తగ్గినది. శ్రీనగర్ లోనూ, పరిసర ప్రాంతాలలోనూ నేడు ఆకాశం నిర్మలంగా ఉన్నది.

పికెటింగ్ ఉద్యమాన్ని అణచటానికి తీవ్ర చర్యలు

కేరళ ప్రభుత్వ ప్రకటన

త్రివేంద్రం, జూలై 9

బస్సులు, పాఠశాలవద్ద పికెటింగ్‌ను కఠినంగా అణచి వేయటానికి కేరళ ప్రభుత్వం నిశ్చయించినట్లు నేడు ఇక్కడ అధికారికంగా ప్రకటించబడినది.

ప్రభుత్వ ఆస్తిపాస్తులకు భంగకలిగించడమేగాక, సామాన్య ప్రజలకు సైతం చాలా ఇబ్బంది కలుగుతున్నదనీ, దీనిని ఇక ఎంతమాత్రం సహించరాదనీ కేరళ ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడినది.

ప్రజలపై కొద్దిమందిదుండగులు అక్రమాలు సాగిస్తుంటే ప్రభుత్వంచూస్తూ ఊరుకోలేదనీ, అందువల్ల పాఠశాలలను, రవాణా సాధనాలను కాపాడటానికి ప్రభుత్వం మరింత తీవ్రమైన చర్యలను తీసుకొనగలదనీ ప్రకటనలో హెచ్చరించబడినది. పోలీసులు ఇందుకు తగు విధంగా సహాయ పడగలరని ప్రభుత్వం ఆశాభావం ప్రకటించినది.

సంఘవ్యతిరేకం, ఆత్మహత్యా సదృశమైన ఇట్టి కార్యక్రమాలపట్ల కాంగ్రెస్ సహృదయంతో వ్యవహరించకపోవటం పట్ల ప్రభుత్వం హర్షం ప్రకటించినది.

పికెటింగ్ జరిపే ఉద్యమం నుంచి వైదొలగాలన్న కాంగ్రెస్ నిర్ణయం హర్షనీయమని కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రకటించినది.

కేరళలో మున్షీచే పికెటింగ్ సందర్శన

క్విలన్, జూలై 10

ఉత్తర్ ప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ కె. ఎమ్. మున్షీ ఇక్కడ కలెక్టర్ కార్యాలయంముందు 19 మంది వలంటీర్లు పికెటింగ్ చేయడాన్ని కళ్ళారా చూశారు.

కాంగ్రెస్, పి. ఎస్. పి., ముస్లిం లీగ్‌కు చెందిన పై వలంటీర్లు యథాప్రకారంగా నినాదాలు చేసుకుంటూ కలెక్టర్ కార్యాలయం గుమ్మం నమీపించారు. వెంటనే పోలీసులు వారిని నిరోధించి అక్కడ ఉన్న కార్లలో ఎక్కించి తీసుకుపోయారు.

కేరళలోని పరిస్థితులను స్వయంగా చూసి తెలుసుకునే ఉద్దేశంతో శ్రీ మున్షీ ఇక్కడకు వచ్చారు. ఆ తర్వాత ఆయన కొట్టాయంకు బయలుదేరి వెళ్ళారు.

చికాగోలో క్రొజ్లోవ్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు

చికాగో, జూలై 9

సోవియట్ ఉపప్రధాని శ్రీ క్రొజ్లోవ్ నేడు ఇక్కడ పుర మందిరం వద్దకు వచ్చినపుడు అక్కడ సమావేశమైన ఒక గుంపు ఆయనకు వ్యతిరేకంగా ప్రదర్శనలు చేశారు.

15 మంది పికెటర్లు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

"మహారాణికి ఆతిథ్యమిచ్చిన చేతులతో ఒక హంతకుడితో కరచాలనం చేసారా?" అని ఒకరు నినాదం లేవదీసారు. రష్యన్ వాయకుడు పురమందిరంలోకి ప్రవేశించుచుండగా పై నినాదాలు చేయబడ్డాయి. మేయర్ రిచర్డ్ డేలిన్ పురమందిరంలో సన్మానం ఏర్పాటు చేసారు. మేయర్ డేలిన్ గత సోమవారం నాడు బ్రిటిష్ రాణి ఎలిజబెత్‌కు ఆతిథ్యమిచ్చారు.

శ్రీనగర్‌లో ఆహార ధరల హెచ్చింపు

నగరమంతటా హర్తాళ్

శ్రీనగర్, జూలై 9

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం ధరలను పెంచినందుకు నిరసనగా నేడు నగరంలో పెక్కు చోట్ల ప్రదర్శనలు జరిగాయి. పోలీసులు ఒకచోట లాఠీలు ప్రయోగించి, కొందరిని అరెస్టు చేశారు.

నగరంలో సభలు, సమావేశాలు నిషేధించబడ్డాయి. సాయంత్రం వరకు దుకాణాలు తెరిచి ప్రారంభించబడలేదు. కొందరు ప్రదర్శకులు సదర్-ఇ-రియాసత్ యువరాజ్ కరణ్ సింగ్ ఇంటివద్ద, మరికొందరు ప్రధాని ఇంటివద్ద ప్రదర్శనలు జరిపారు.

రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడు ఇక్కడకు వచ్చారు. జనరల్ తిమ్మయ్య కూడా ఆయన వెంట వచ్చారు. పరదల వల్ల నష్టపడ్డ ప్రాంతాలలో ఆయన పర్యటించారు.

ప్రధాని శ్రీ బక్షీ గులాంమహ్మద్ సాయంత్రం ప్రదర్శకుల వద్దకు వచ్చిన ఒక ప్రతినిధివర్గంతో సంభాషణలు జరిపి, ధరలు ఎందుకు హెచ్చించబడినదీ వివరించారు.

పరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించటానికి గాను కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్ నిపుణులు కొందరు నేడు ఇక్కడకు వచ్చారు.

బెనారెస్ యూనివర్శిటీ తిరిగి ప్రారంభం

ప్రముఖుల సందేశాలు

వారణాసి, జూలై 9

బెనారెస్ హిందూ విశ్వవిద్యాలయం తిరిగి నేటి నుంచి ప్రారంభమయింది.

అరు కళాశాలలు పని ప్రారంభించాయి.

యూనివర్శిటీ వ్యవహారాలకు సంబంధించి మొదలియార్ కమిటీ నివేదికలో పేర్కొనబడ్డ కొన్ని విషయాలకు నిరసనగా విద్యార్థులు ఆందోళన ప్రారంభించటం, ఆ సందర్భంగా యూనివర్శిటీ గత యేడాది రెండు నెలలు మూసివేయబడటం పాఠకులకు విదితమే.

యూనివర్శిటీ తిరిగి ప్రారంభమౌతున్న సందర్భంగా ప్రధాని శ్రీ నెహ్రూ ఒక సందేశాన్ని పంపి అందులో "ఇతర యూనివర్శిటీలకు ఇది మార్గదర్శకం కావొచ్చునని ఎప్పటికీ మేం ఆశిస్తాంటా" మని అన్నారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ (యూనివర్శిటీ వైస్ ఛాన్సెలర్ కూడా) తనసందేశంలో "విద్యార్థులు ఇక చదువు పై దృష్టిసారించి, వారికి, యూనివర్శిటీకి కూడా మంచిపేరు తెస్తారనటంలో నాకు ఎటువంటి సందేహం లేదని" అన్నారు.

విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి, శ్రీ సి. డి. దేశముఖ్, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి యూనివర్శిటీల వైస్ ఛాన్సెలర్‌లు మొదలైన వారంతా కూడా సందేశాలు పంపారు.

శాయంపేటలో చేనేత వస్త్రోత్పత్తి శాఖకు ప్రారంభోత్సవం

వరంగల్, జూలై 9

మారుమూల గ్రామాలలో ఉండే చేనేత పారిశ్రామికుల సౌకర్యం కోసం వరంగల్ చేనేత సహకార సంఘం శాయంపేటలో ఏర్పాటుచేసిన వస్త్రోత్పత్తి శాఖకు వరంగల్ తహసీల్దారు ఈ నెల 8 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు. వరంగల్ శాసనసభ్యులు శ్రీ బేతి కేశవ రెడ్డిగారు త్రివర్ణపతాకాన్ని ఎగురవేసారు.

సంక్షిప్త వార్తలు

బెంగళూరు, జూలై 9

ప్రతి జిల్లాలోనూ ప్రభుత్వ భూములలో ఒకటి రెండు ఉమ్మడి సహకార సంఘాలను నిర్వహించాలని మైసూర్ రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది.

సైగాన్, జూలై 9

నిన్న రాత్రి బియన్ హోవాలో ఒక అమెరికన్ శిబిరంపై కొందరు దుండగులు దాడిచేసి ఇద్దరు అమెరికన్ సైనికులతో దాడ్లను హత్యచేసారు.

హేగ్ (డెన్మార్క్), జూలై 9

ఇక్కడకు సమీపంలో నిన్న జరిగిన బోటు ప్రమాదంలో మరి కొందరు మరణించినట్లు వార్తలు వచ్చాయి.

కాలికట్, జూలై 9

కేరళ విద్యార్థులు కనీస కోర్కెలలో కమ్యూనిస్టు మంత్రివర్గం రాజీనామా ఒకటనీ, వారు రాజీనామా సమర్పించేవరకు విద్యార్థులు విశ్రమించరనీ కేరళ విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఎమ్. మహ్మదాలీ నేడు ఇక్కడ మరోసారి స్పష్టంచేసారు.

బొంబాయి, జూలై 9

బొంబాయి, మైసూర్ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించలేక పోయినందుకు ముఖ్యమంత్రి శ్రీ ఛవాన్ రాజీనామా సమర్పించాలన్న డిమాండ్‌ను చర్చించటానికాను బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ 13వ తేదీన సమావేశం కానున్నది.

ఆగినగుండె తిరిగి చలించిన వైనం

బ్రిటిష్ డాక్టర్లు సాధించిన అపూర్వ విజయం

లండన్, జూలై 9

గుండెను మర్దన చేయటం వల్ల మరణించిన ఒక బాలిక తిరిగి బ్రతికించబడినట్లు బ్రిటిష్ మెడికల్ జర్నల్ నేడు ప్రకటించినది.

ఒక నర్సింగ్ హోమ్‌లో మగశిశువును ప్రసవించిన మూడు గంటల తర్వాత ఆమె మరణించినది. మరణించిన నాలుగు నిమిషాలలోనే ఆమెకు పునర్జన్మ ప్రసాదించబడినది. తిరిగి హృదయ స్పందనం ప్రారంభమైన తర్వాత ఆమె లండన్ విశ్వవిద్యాలయ కళాశాల ఆస్పత్రిలో చేర్చబడినది. ఆమె వయస్సు 23 సంవత్సరాలు. శరీరంలోకి కొత్త రక్తాన్ని ఎక్కించి మంచుతో చల్లబరచిన రెండు రోజులకు ఆమెకు స్పృహ వచ్చినది. నాలుగురోజులలో ఇతరుల సహాయం లేకుండనే ఆమె స్వయంగా నడవటం ప్రారంభించినది.

తిరిగి గోలి శంకరయ్య నిరశన వ్రతం

ఈసారి ఢిల్లీలో ప్రారంభిస్తారట

నెల్లూరు, జూలై 10

రాష్ట్రంలో ఆహారధరలమీదుగా పెట్టనందుకు నిరసనగా గత సంవత్సరం ఇక్కడ నిరాహారదీక్ష వహించి, తరువాత విరమించిన శ్రీ గోలిశంకరయ్య ఈ విషయంలో జోక్యం కలుగజేసుకొని ధరలను అదుపులో పెట్టాడానికి గాను కేంద్రప్రభుత్వం పై ఒత్తిడి చేయటానికి ఆగస్టు నెలలో ఢిల్లీలో "మరణ నిరాహార దీక్ష" ప్రారంభించనున్నట్టు తెలియ జేశారు.

రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానం పట్ల నిరసనగా జూలై 28 నుంచి ప్రధాని రాష్ట్రంలో పర్యటనకు వచ్చినప్పుడు నినాదాలు వ్రాసిన అట్టలు పట్టుకొని గాంధేయ పద్ధతులలో ప్రదర్శనలు జరపాలని ఆయన ప్రజలను కోరారు.

తిరుపతి దేవస్థానం రవాణా కార్మికుల సమ్మె సంకల్పం

హైదరాబాద్, జూలై 10

తిరుమలయి తిరుపతి దేవస్థానంవారు 19.8 లో బర్తరఫ్ చేసిన మోటారు కార్మికులందరిని తిరిగి ఉద్యోగంలో చేర్చుకొని పక్షంలో జూలై 16 వ తేదీనుంచి నిరశనవ్రతం ప్రారంభించాలని దేవస్థానం రవాణా కార్మికులు కొందరు నిర్ణయించారు.

సింగరేణి గనుల ఉత్పత్తి పెరుగుదల

హైదరాబాద్, జూలై 7

సింగరేణి గనులలో గత జూన్ నెలలో 1,87,787 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయబడినది. గత సంవత్సరం జూన్ నెలలో 1,68,339 టన్నులు మాత్రమే. వర్తమాన సంవత్సరం జూన్ నెలాఖరు వరకు మొత్తం ఉత్పత్తి 10,91,146 టన్నులు, గత సంవత్సరం ఇదే కాలంలో ఉత్పత్తి కంటె ఇది 65,919 టన్నులు ఎక్కువ.

ఉపాధ్యాయుని నిరశన వ్రతం విరమణ

అనంతపురం, జూలై 10

బదిలీ ఉత్తర్వులపట్ల నిరసనగా గత 6 వ తేదీన నిరాహార దీక్ష ప్రారంభించిన పెమిడి హైస్కూల్ ఉపాధ్యాయుడు సంపత్‌కుమార్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సలహా పై నిరాహార దీక్షను ఆ మర్నాడే విరమించారు.

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukaramjahi Road, Hyderabad. Editor; K. S. Subrahmanyam,

ప్రైవేట్ ఉద్యోగులకు అదనపు కరువు భత్యం

వెంటనే ఇవ్వాలని అభ్యర్థన

హైదరాబాద్, జూలై 10

ప్రైవేట్ ఉద్యోగుల కరువుభత్యం విషయంలో ప్రభుత్వం అదనంగా, కాస్త్రాలింగ మంజూరు చేసిన 6 రూపాయలను ఇవ్వవలసిందిగా కోరుతూ ప్రైవేట్ సంఘ ఉపాధ్యక్షులు, కార్యదర్శి, పబ్లిక్ వర్క్స్ శాఖ సహాయ కార్యదర్శి, చీఫ్ ఇంజనీర్‌లను అభ్యర్థించారు.

ఈ అభ్యర్థనలో రోడ్డు కూలీలకు జరిగిన అన్యాయంగురించికూడా పేర్కొని వారి ఇక్కట్లనుకూడా ప్రభుత్వంతీర్చాలని ప్రైవేట్ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ దర్మభిక్షం (ఎమ్. ఎల్. ఎ), కార్యదర్శి వి. హనుమంతరావు గారలు కోరారు.

అంతర్జాతీయ స్కౌటు సమావేశం

శ్రీ నెహ్రూచే జూలై 29 న ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జూలై 10

17వ అంతర్జాతీయ స్కౌటు సమావేశానికి జూలై 29వ తేదీన ప్రధాని శ్రీ నెహ్రూ ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సమావేశంలో 60 దేశాలలోని స్కౌటు సంఘాలకు చెందిన 200 మంది ప్రముఖ నాయకులు పాల్గొంటారని సమావేశ కార్యనిర్వాహక సంఘం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

బ్రిటన్, తదితర కామన్‌వెల్త్ దేశాలలోని సంఘాల నాయకుడు లార్డు రోవన్, జనరల్ సర్ రాచ్‌లాక్ హార్డీ, జనరల్ డి. సి. స్పైయ్, అమెరికానుంచి డాక్టర్ ఆర్థర్ ఎ. షుల్ ప్రభృతులు పై సమావేశానికి వస్తారని భావిస్తున్నారు.

రాష్ట్రపతికి మెమొరాండం

(1వ పేజీ తరువాయి)

వలసిన అవసరాన్ని గురించి కొత్త ఎన్నికల అవసరాన్నిగూర్చి రాష్ట్రపతికి నచ్చజెప్ప గలిగామని శాము విశ్వసిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

కార్యాకేరళ కాంగ్రెసు నాయకులు ఇద్దరూ శ్రీ థేంస్, శ్రీ సాదిక్ అలీ లార్డ్‌లను కలుసుకొని రాష్ట్రపతితోజరిపిన సంభాషణలను గూర్చి వివరించారు.

వారు నేటి రాత్రికే విమానంలో త్రివేంద్రం వెళ్ళి మెమొరాండం కాపీని రేపు సాయంత్రం గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారికి సమర్పిస్తారు.

కేరళలో ప్రస్తుత పరిస్థితి, అందుకు కారణాలను గూర్చి రాష్ట్రపతితో చాలా సేపు సమగ్రంగా చర్చించామని శ్రీ శంకర్ అన్నారు.

ప్రశ్న: రాష్ట్రపతితో మీరు జరిపిన చర్చలనుబట్టి కేరళలో త్వరలో నే కేంద్రం జోక్యం కలుగజేసుకొంటుందని మీరు అనుకొంటున్నారా?

శ్రీ శంకర్: మేము అలా నే ఆశిస్తున్నాం. అలాగేయటం అవసరమని రాష్ట్రపతికి నచ్చజెప్పగలిగామని మేము అనుకొంటున్నాం.

ప్రశ్న: రాష్ట్రపతి జోక్యం త్వరలోనే సంభవమని మీరుమొదటినుంచే ఆశిస్తున్నారు. ఈరోజున రాష్ట్రపతితో మీరు జరిపినచర్చల తర్వాత ఆ ఆశ పెరిగినదా?

శ్రీ శంకర్: తగ్గడమైతే జరగలేదు. తిరిగి ఎన్నికలు జరిగితే ముక్కోణపు పోటీలను నివారించటానికి ఇతర పార్టీలతో ఒడంబడికలు కుదుర్చుకుంటామని, అందుకు అధిష్ఠానవర్గం అనుమతి నిచ్చినదని శ్రీ శంకర్ అన్నారు.

ప్రస్తుతానికి ప్రతిపక్ష పార్టీ లన్నిటికీ ఉమ్మడి కార్యక్రమమేదీ లేదని, అవసరం వచ్చినప్పుడు సిద్ధరరుస్తామని ఆయన అన్నారు.

ముస్లిం లీగ్‌ను ప్రజాస్వామ్య పార్టీగానే భావించుచున్నారా అని ప్రశ్నించగా "శ్రీ శంకర్ కేరళ ముస్లిం లీగ్ ప్రజాస్వామ్య పార్టీయే"నని అన్నారు.

ఎన్నికలలో మళ్ళీ కమ్యూనిస్టులే గెలిచితే ఏం చేస్తారని ప్రశ్నించగా కమ్యూనిస్టులు గెలవటానికి ఎంతమాత్రం అవకాశం లేదని, అందుచేత ఆ ప్రశ్న కేవలం ఊహామాత్రమయినదే గనక దానికి సమాధానం చెప్పటం అవసరమని ఆయన అన్నారు.

కేరళ ఉద్యమం దినదినానికి దిగజారిపోతున్నదని ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాన్నిసంబూద్రిపాద్ ఖండించారు. కేరళ జైళ్లన్నిటిలో 8 వేల మందిని మాత్రం ఉంచటానికి వీలున్నదని, ఆ జైళ్లన్నీ నిండిపోయి కొత్తగా అరెస్టు చేయు డివారిని పోలీసు స్టేషన్లలోనిర్బంధంలో ఉంచి సాయంకాలమో, మర్నాడో విడుదల చేయటం జరుగుతున్నదని దీనివల్ల ఉద్యమం ఎలా సాగుతున్నదో ఊహించవచ్చునని ఆయన అన్నారు. గత 26 రోజులలో మొత్తం 45,000 మంది అరెస్టు శేయబడినారని ఆయన వెల్లడించారు.

ప్రణాళికా ప్రచార వారోత్సవాలు

రేపు గవర్నర్‌చే ప్రారంభం

హైదరాబాద్, జూలై 10

జూలై 12వ తేదీనుంచి జూలై 18వ తేదీవరకు ప్రణాళికా ప్రచార వారోత్సవాలు జరపటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది.

హైదరాబాదు, నిజాం దాబాదుపట్టణాలలో ఉత్సవాలకు పూరి వారం రోజుల కార్యక్రమం సిద్ధపరచబడింది. జిల్లాలలో ఈ ఉత్సవాలు మూడురోజులపాటు జరపాలని కలెక్టర్లను ఆదేశించటం జరిగింది.

రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ జూలై 12వ తేది సాయంకాలం 5-30 గంటలకు బరకత్‌పూరా ఆంధ్ర యువతీమండలి హాలులో ప్రణాళిక ప్రచార వారోత్సవాలను ప్రారంభిస్తారు. రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, ఎస్. బి. పి. పట్టాభి రామారావు, సినీ తార అంజలీదేవి, పార్లమెంటు సభ్యుడు శ్రీ అక్బర్ అలీఖాన్ సభలో ప్రసంగిస్తారు. ఈసందర్భంలో తోలుబొమ్మలాట, హరికథ, బుర్రకథ, తప్పడిగుళ్ళు, నాటకప్రదర్శనలు మొదలగు వినోదకార్యక్రమం ఏర్పాటు చేయబడినది.

రెండవరోజు కార్యక్రమం విద్యాశాఖకు స్కూళ్ళదినంగా జరపటానికి నేర్పాటుచేయబడింది. విద్యార్థులు ఊరేగింపులు, క్లాసులలోప్రదర్శనలు, ఎగ్జిబిషన్ మైదానంలో పిల్లల్యాత్రీనాట కార్యక్రమం విశేషాలు.

ఇతర ఐదురోజులలో 14 వ తేదీనాడు మహిళల, బాలలదినం, 15 వ తేదీనాడు కార్పొరేషన్‌దినం, 16 వ తేదీనాడు ప్రణాళికాగోష్ఠి, 17 వ తేదీనాడు వ్యవసాయదినం, 18 వ తేదీనాడు సంగీత నాటకఅకాడమీదినంగా ఏర్పాటు చేయబడినది.

కమ్యూనిస్టులతో రాజీకి అవకాశం లేదు

కేరళ ముఖ్యమంత్రికి థాను పిళ్ళే జవాబు

త్రివేంద్రం, జూలై 10

కమ్యూనిస్టు ప్రభుత్వంతో రాజీకి ఎంత మాత్రం అవకాశం లేదని, అలాటప్పుడు చర్చల గురించి మాట్లాడటం వ్యర్థమని కేరళ ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ పట్టాథాను పిళ్ళే నేడు అన్నారు.

ప్రతిపక్ష పార్టీలతో చర్చలకు తాము సిద్ధమే అని ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రి పాద్ అన్న మాటలను గురించి ప్రస్తావిస్తూ శ్రీ పిళ్ళే పై విధంగా అన్నారు. "ఆయనప్రభుత్వంతో చర్చలు జరపడం లేదహంతకునితో, దొంగతో చర్చలు జరపటం వంటిదని" ఆయన అన్నారు.

కమ్యూనిస్టుమంత్రివర్గం రాజీనామా ఇవ్వాలనేదే మా కోరిక అని ఆయన ప్రకటించారు.

రాజ్యాంగ నిబంధనలకు లోబడి తగు చర్యలు గైకొనటంలో సంకోచించారని ఆయన ఆశాభావాన్ని ప్రకటించారు.

"ప్రధాని చేసిన సూచనలలో సమర్థవంతమైనది ఎన్నికలు జరిపించాలనే దొక్కటే. ముఖ్య మంత్రి తమ వ్రసంగాలలో దాని ప్రస్తావనే తీసుకురారు" అని ఆయన అన్నారు.

స్వేచ్ఛావ్యాపార వేదిక

స్వతంత్ర పార్టీతో ఎట్టి సంబంధంలేదని శ్రీ ప్రొఫ్

ప్రకటన

బొంబాయి, జూలై 10

స్వేచ్ఛా వ్యాపార వేదికకు (ఫోరం ఆఫ్ ఫ్రీ ఎంటర్‌ప్రైజ్) నూతనంగా ఏర్పడిన స్వతంత్ర పార్టీతో ఏవిధమైన సంబంధం లేదని పై సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎ. డి. ప్రొఫ్ నిన్నటి రోజున ప్రకటించారు.

స్వతంత్రపార్టీ అవతరణను పై సంస్థ స్వాగతిస్తుంది. కాని స్వేచ్ఛా వ్యాపార వేదిక రాజకీయాలతో ప్రమేయం లేని సంస్థగానే ఉంటుందని ఆయన అన్నారు. ఐతే దాని సభ్యులు మాత్రం వారి ఇష్టం వచ్చిన రాజకీయ పక్షంలో స్వేచ్ఛగా జేరవచ్చునని ఆయన పేర్కొన్నారు. కనుక ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన వ్యాఖ్యకు తాను చాలా విచారిస్తున్నానని, శ్రీ నెహ్రూవంటి వ్యక్తి ఆధారరహితంకూడా అటువంటి విమర్శలు చేయటం భావ్యం కాదనికూడా శ్రీ ప్రొఫ్ అన్నారు.

8వ సంయుక్త వారం!

సుబోధ్ ముఖర్జీ సమర్పించు

లవ్ మ్యారేజ్

SUBODH MUKERJI PRODUCTIONS present

DEV ANAND MALA SINHA PRONOTI ABHI

Love Marriage

DIRECTED BY SUBODH MUKERJI

MUSIC SHANKER JAIKISHAN

దేవానంద్, మాలాసిన్హా, అభిభట్టాచార్య, ప్రొణోతిఘోష్

ప్యాలెస్ అజంతా

హైదరాబాద్ సికిందరాబాద్

నేడు 8 ఆటలు: 8-30, 6-30, 9-30

రేపు ప్యాలెస్‌లో 4 ఆటలు: 12-30, 3-30, 6-30; 9-30

తాజ్‌మహల్‌కు సంబంధించి నవివరాలతో రెండు రీళ్ళు ఇవాళ, రేపు ప్యాలెస్‌లో మాత్రం చూపబడును.

ప్రొడక్షన్ విక్టరీ రిలీజ్ —

(Trupix)

4వ దిగ్విజయ సంయుక్తవారం!

శాంతినికేతన్ ఫిల్మ్స్‌వారి

సి. ఐ. డి. గర్ల్

తారాగణం: గీతాబాలి, బలరాజ్ సాహనీ, కన్హయ్యాలాల్, పతంజల్, కుముద్ త్రిపాటి, హెలెన్, సుబిరాజ్

దర్శకత్వం: రవీంద్రదావె సంగీతం: రోషన్

అశోక్ హైదరాబాద్ మనోహర్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(Trupix) -జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్-

నేడు మధ్యాహ్నం 12-15 గంటలకు చూడండి!

అస్పృశ్యతకు సంబంధించి బిమల్ రాయ్ చేసిన కళాసృష్టి...

బిమల్ రాయ్ ప్రొడక్షన్స్‌వారి

సుజాతా

తారాగణం: నూతన్, సునీల్‌దత్, లలితాపవార్, రత్న తారా, బిమల్ రాయ్, ఎస్. డి. బర్మన్

(ఈ చిత్రంలో మొదటిసారిగా ఎస్. డి. బర్మన్ ఒక పాట పాడారు)

జమరుద్-హైదరాబాద్ నేడు, రేపు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30

అలంకార్-సికిందరాబాద్ నేడు, రేపు 3 ఆటలు: 3-15, 6-15, 9-30

సోమవారంనుంచి 3 ఆటలు

జమరుద్‌లో అడ్వాన్స్‌బుకింగ్ పగలు 10 నుంచి 12 గంటల మధ్య, తిరిగి ఆటల సమయాలలోను గలదు. ఫ్రీ పాసులు చెల్లనేరవు.

ఇంకా: లిబర్టీ—బాంబే -రషీద్ మెహతా అండ్ కంపెనీ రిలీజ్

కొలంబో, జూలై 9

కొలంబో రేవు కార్మికులకట్ల సానుభూతిగా సముద్రతీరంలోనూ నేడు సమ్మె చేసినందున పట్టణంలో వ్యాపార కార్యక్రమం కొంతవరకు స్తంభించి పోయినది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము-చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధిపహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమించిన తేదీలలో సాయంత్రము 3-00 గంటలవరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంలోగల మెదక్ సర్కిల్, పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరవబడును. టెండరుదార్లు అక్కడ ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

నెం.	పనుల పేర్లు	కంట్రాక్ట్ వర్తితి	బయానా ధనం మొత్తం	బయానా మొత్తము వాపసు చేయబడు తేదీ	కాంట్రాక్టు ఒప్పందము తేదీ	కాంట్రాక్టు పనులు పూర్తి చేయవలసిన తేదీ	పెండరు ఫారము అమ్మకపు తేదీ	పెండరు స్వీకరించు తేదీ	పెండరు తెరచు తేదీ
	మహబూబ్‌నగరము జిల్లాలో నేషనల్ హైవే నం 7 జైపూర్ రోడ్డు మీద మైలు 0/7 నుండి 18 1/1 వరకు చిన్నతరహా రాతి కట్టడపు పనుల నిర్మాణము								10-7-59 నుండి 22-7-59
1.	మైలు 6/0 నుండి 7/0 వరకు పూర్తి	కంట్రాక్ట్	రూ. 1,680	రూ. 1,680	12 నెలలు		రూ. 17.84	24-7-59	వరకు
2.	మైలు 7/0 నుండి 17/0 వరకు	"	రూ. 8,550